



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 222 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 18 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 222 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 18 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## నీకు, నీ అన్నకు పదవులు ఇస్తే చాలా... ఇక మాట్లాడరా?

- తిరుమలలో జరుగుతున్న అపచారాలపై పవన్ మాట్లాడటం లేదన్న రోజా
- గోవుల మరణాలను బయటపెట్టిన భూమనపై కేసులు పెట్టాలనడం సరికాదని వ్యాఖ్య
- గోవులు చనిపోతుంటే పవన్ స్పందించడం లేదని మండిపాటు
- ప్రభుత్వ తప్పుల్లో పవన్ భాగస్వామ్యం ఉందన్న రోజా గోశాల పరిస్థితి ప్రజలందరికీ తెలియాలని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:మీకు, మీ అన్నకు పదవులు, ప్యాకేజీలు ఇస్తే చాలా? మీ నోరు పెగలదా? అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే మీరు... ఈరోజు తిరుమలలో ఎన్నో అపరాచాలు, ఘోరాలు జరుగుతున్నా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మంలో గోమాతలను పూజిస్తారని... ఈరోజు గోశాలలో గోవులు చనిపోతుంటే ఎందుకు స్పందించడం లేదని రోజా అన్నారు. దేవుడితో ఎవరూ పెట్టుకోవద్దని చెప్పారు. తిరుమల విషయంలో ఎవరు తప్పులు చేసినా ఎంత పెద్దవారైనా కేసులు పెట్టాలని... కానీ, గోశాలలో జరిగిన విషయాన్ని బయటపెట్టిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసులు పెట్టాలని అనడం సరికాదని అన్నారు. గోశాల పరిస్థితికి కారణమైన వారిపై కేసులు పెట్టి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుల్లో పవన్ కల్యాణ్ కు కూడా భాగస్వామ్యం ఉందని రోజా అన్నారు. పవన్ ఏడు కొండల మెట్లను కడగాలని చెప్పారు. టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మరణించాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గోశాల వద్దకు రావాలంటూ కూటమి నేతలు సవాల్ విసిరారు. కేవలం గన్ మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో కలిసి వెళ్లవద్దని భూమనకు పోలీసులు షరతు విధించారు. కానీ, పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి గోశాలకు వెళ్లేందుకు భూమన ఇంటి నుంచి బయటకు రావడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో భూమన, వైసీపీ ఎంపీ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా రోజా అక్కడకు వెళ్లి నిరసనలో పాల్గొన్నారు. దీనిపై రోజా మాట్లాడుతూ... మీరు చెప్పినట్టుగా గోశాలకు భూమన ఒక్కరినే రమ్మంటే వస్తారని... లేదా మమ్మల్ని అందరినీ రమ్మంటే వస్తామని అన్నారు. గోశాలలోని పరిస్థితి ప్రజలకు తెలవాలని చెప్పారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఏమవుతుందో అందరికీ తెలుసని... చంద్రబాబుకు కూడా ఆ విషయం తెలుసని, పవన్ కల్యాణ్ కు ఈ మధ్యనే కొంచెం అర్థమయిందని అన్నారు.

వివరాలు 2లో..

## అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి



- అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల
- ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శ
- హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యం లో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. లరాజధాని నిర్మాణంపై

వివరాలు 2లో..

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

### బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు

- మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం
- రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురుచూస్తున్నారని వెల్లడి
- రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు అండగా ఉండాలని విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూ స్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

- ఇటీవలే ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం
- తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో గెజిట్‌ను జారీ
- ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు




పెన్ పవర్ డెస్క్: రెండు రోజుల కిందట ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో, ఈరోజు ఏపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసింది. గవర్నర్

వివరాలు 2లో..

## హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

- ఏపీ లిక్కర్ స్కామ్ కేసు
- సిట్ విచారణకు మిథున్ తరపు న్యాయవాదులను అనుమతించిన హైకోర్టు
- ఆడియో, వీడియో రికార్డింగ్ కు ఆదేశాలివ్వాలన్న అభ్యర్థనను తిరస్కరించిన న్యాయస్థానం




పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొం టున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన రేపు ఉదయం తమ ముందు విచారణకు హాజరుకావాలంటూ సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో మిథు న్ రెడ్డి వేసిన పిటిషన్ పై ఈరోజు విచారణ జరిగింది. తనను న్యాయ వాదుల సమక్షంలో విచారించాలనే మిథున్ రెడ్డి విన్నపం పట్ల హైకోర్టు సానుకూలంగా స్పందించింది. విచారణ అధికారులు చేయి చేసుకుని,

వివరాలు 2లో..

## భూమన కుమారుడు అభినయ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- టీటీడీ గోశాలలోకి అడుగు పెట్టేందుకు యత్నించిన భూమన అభినయ్ రెడ్డి
- ఛాలెంజ్ ను స్వీకరించి వచ్చామన్న అభినయ్ రెడ్డి
- భూమన కరుణాకర్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత



పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణా కర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. టీటీడీ గోశాలలోకి అడుగు పెట్టేందుకు యత్నించిన అభినయ్ ను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.ఈ సందర్భంగా అభినయ్ రెడ్డి మాట్లాడుతూ... గోశాలకు రావాలంటూ టీడీపీ చేసిన ఛాలెంజ్ ను స్వీకరించి గోశాలకు వచ్చామని... కానీ, అధికారాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ తమను అడ్డుకుందని విమర్శించారు. సవాళ్లను స్వీకరించి వచ్చినప్పుడు పోలీసులతో తమను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. రమ్మంటారు...

వివరాలు 2లో..

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి



- విచారణకు వస్తానని సిట్ అధికారులకు తెలిపిన విజయసాయిరెడ్డి
- విజయసాయి విచారణ కోసం అన్ని ఏర్పాట్లు చేసిన సిట్ అధికారులు
- తాను ఈరోజు విచారణకు రావడం లేదని సమాచారం పంపిన విజయసాయి

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ నెల 18వ తేదీన విచారణకు రావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, 18వ తేదీన విచారణకు రాలేనని... ఆ రోజున తనకు ముందే నిర్ణయించుకున్న పనులు ఉన్నాయని... తాను ఒక రోజు ముందుగానే 17వ తేదీన విచారణకు వస్తానని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం పంపారు. దీనికి సిట్ అధికారులు అంగీకరించారు. విజయసాయి విచారణ కోసం విజయవాడ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లోని సిట్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సీపీ కార్యాలయం ఎదుట కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సిట్ విచారణ బృందం కూడా అక్కడకు చేరుకుంది. మధ్యాహ్నం అయినప్పటికీ విజయసాయి అక్కడకు చేరుకోలేదు. విచారణకు విజయసాయి డుమ్మా కొట్టారు. అయితే, కొన్ని

వివరాలు 2లో..

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...

### 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు



- ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు
- న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ విమర్శలు
- రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోందని వ్యాఖ్య
- ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నగదు పట్టివేత కేసు దర్యాప్తు జాప్యంపై ప్రశ్నలు
- న్యాయమూర్తులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రత్యేక విధానాన్ని తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి

వివరాలు 2లో..

## 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

### 'ఏయ్ మోదీ' అంటూ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

- బ్రిటిష్ వాళ్లకే భయపడని పార్టీ కాంగ్రెస్ అన్న అద్దంకి దయాకర్
- మోదీ, అమిత్ షా కేడీలు అంటూ ధ్వజం
- దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం మీద కక్ష కట్టారని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:2029 తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జైలులోనే ఉంటారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

- ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్
- కశ్మీర్ ను విస్మరించబోమని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ పునరుద్ఘాటన
- విదేశాల్లోని పాకిస్థానీయులు దేశ రాయబారులని వ్యాఖ్య
- పాకిస్థాన్ ఏర్పాటు గాథను పిల్లలకు చెప్పాలని సూచన

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### తవ్వకాలకు ఇంకా సమయం ఉందట.. ప్రస్తుతం టన్నెల్ లో ఏం జరుగుతుందంటే?

శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నేటికి సహాయక చర్యలు యాభై ఐదు రోజులకు చేరుకున్నాయి. సొరంగంలోపల నిన్నటి నుంచి తవ్వకాలు ప్రారంభమయినట్లు అక్కడ సహాయక పనులను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు తెలిపారు. సొరంగం లోపు బండరాళ్లు, బురదను, టీబీఎం మిషన్ శిధిలాలను తొలగించే ప్రక్రియలో కూడా వేగం అందుకుంది. ఎప్పటికప్పుడు సహాయక బృందాలతో సమీక్షలు జరుపుతూ చర్యలు తీసుకుంటున్నారు. మరో ఆరుగురి మృతదేహాలను వెలికి తీసేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. కానీ అక్కడ పరిస్థితులు మాత్రం అంత అనుకూలంగా లేవు.

**సహాయక బృందాలు...**

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వేతో పాటు అనేక బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయి. కేంద్రం నుంచి వచ్చి యాభై నాలుగు రోజు ల నుంచి ఇక్కడే ఉన్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా ఈ ఆపరేషన్ ను వీలయినంత మేరకు త్వరగా పూర్తి చేయాలన్న ఛాలెంజ్ ను తీసుకుని పనిచేస్తుంది. అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంది. అత్యాధునిక పరికరాలను ఉపయోగించి టన్నెల్ లో పనులు చేపట్టారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారు బతికే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పటికే ప్రమాదం జరిగి యాభై ఐదు రోజులు అవుతుండటంతో బతికే ఛాన్సే లేదు. కనీసం మృతదేహాలు పాడయి పోకముందే వాటిని బంధువులకు అప్పగించాలన్న ఉద్దేశ్యంతో సహాయక బృందాలు పనిచేస్తున్నాయి.

**ఇంకా తవ్వాల్సి ఉంది....**

మరో యాభై మీటర్ల పొడవు, మూడు మీటర్ల ఎత్తులో సహాయక చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే కన్వేయర్ బెల్ట్ ను సిద్ధం చేయడంతో మట్టిని, బండరాళ్లను వేగంగా బయటకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే టీబీఎం మిషన్ శకలాలను కూడా జాగ్రత్తగా బయటకు తీసుక వస్తున్నరు. దీనికి లోకో ట్రైన్ ను ఉపయోగిస్తున్నారు. లోపల ఉన్న నీటిని తొలగించే ప్రక్రియ కూడా వేగంగా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి పనుల పరోగతిపై అప్ డేట్ ఇస్తున్నామని, వారి నుంచి సలహాలు తీసుకోవడమే కాకుండా, నిపుణుల సూచనల మేరకు సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ తెలిపారు.

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

- మొదటి పేజీ తరువాయి

జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్‌ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు ఇచ్చారు. ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇటీవల మీడియాకు తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**గ్రూప్-1 (1% రిజర్వేషన్)**

ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు.

ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు.

**గ్రూప్-2 (6.5% రిజర్వేషన్**

మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి.

ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ఢోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు.

**గ్రూప్-3 (7.5% రిజర్వేషన్)**

మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపకులాలు ఈ గ్రూపులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

ఈ గ్రూపులోని ఉపకులాలు: ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి,

బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హొలేయ, హొలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నె, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

# కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని ఎన్నటికీ విస్మరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యతిరేకత ఎదురైనప్పటికీ, కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ తన పాత వైఖరినే కొనసాగిస్తున్నట్లు మునీర్ మాటలు సూచిస్తున్నాయి. కశ్మీర్ అంశంపై తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని మునీర్ పునరుద్ఘాటించారు. "కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం" అంటూ కశ్మీర్‌పై తమ విధానంలో మార్పు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యల ద్వారా కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంత తేలిగ్గా వదిలిపెట్టదని ఆయన మరోసారి సంకేతాలు పంపారు. ఈ సమావేశంలో విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను ఉద్దేశించి మునీర్ ప్రసంగించారు. "విదేశాల్లో ఉన్న మీరంతా పాకిస్థాన్ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోవద్దు. హిందువులతో పోలిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలు భిన్నమని మన పూర్వీకులు భావించారు. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం కోసం మన పెద్దలు ఎంతో పోరాడారు. ఈ గాథను తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం బలంగా ఉంటుంది" అని అన్నారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పెట్టుబడులు రాకపోవచ్చని కొందరు భయపడుతున్నారని ప్రస్తావిస్తూ, "ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా?" అని మునీర్ పరోక్షంగా ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు బలోచిస్థాన్ గర్వకారణమని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

# మా కూటమి ప్రభుత్వానికి సహాకరించండి

- మొదటి పేజీ తరువాయి

వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు.. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

# 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, నరేంద్ర మోదీ పదవీకాలం 2029 వరకేనని అన్నారు. ఆ తర్వాత ఆయనను తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్ర ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెడుతోందని దయాకర్ ఆరోపించారు. "ఏయ్ మోదీ, బీజేపీ మోదీ, బ్రిటిష్ వారికే భయపడని కాంగ్రెస్ ఇది. బీజేపీకి భయపడుతుందని ఎలా అనుకుంటున్నారు? మోదీ, అమిత్ షా కేడీలు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం మీద వీరు కక్ష కట్టారు" అని తీవ్రంగా విమర్శించారు. స్వతంత్ర్య సంగ్రామంలో బీజేపీ పాత్ర ఎక్కడ ఉందో చెప్పాలని నిలదీశారు. సెంటు భూమి, ఇల్లు కూడా లేని గాంధీ కుటుంబం మీద కేసులు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక మోదీపై కేసు పెట్టి జైలుకు పంపలేమా? అని ప్రశ్నించారు. దొంగతనం చేసి రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై కేసులు పెడతారా

అని ధ్వజమెత్తారు. మోదీ వంటి నాయకుడిని ఆరెస్సెస్ దేశానికి ఇచ్చిందని విమర్శించారు. ఆరెస్సెస్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రేమను పంచుతుంటే, మోదీ ద్వేషం పంచుతున్నారని వ్యాఖ్యానించారు. విడగొట్టే మోదీని తరిమికొట్టేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. మోదీ ప్రజాస్వామ్య ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు వస్తేనే బీజేపీ భయపడుతోందని, ఇక గెలిస్తే ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

# లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

కారణాల వల్ల ఈరోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని సమాచారం పంపారు. విచారణకు ఎప్పుడు వస్తాననేది తెలియజేస్తానని చెప్పారు.

మరోవైపు మద్యం కేసులో గతంలో సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా మీడియాతో విజయసాయి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు అందిస్తానని చెప్పారు.

# భూమన కుమారుడు అభినయ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

వస్తే అడ్డుకుంటారు... ఇదేనా మీ సంస్కారం? అని మండిపడ్డారు. మరోవైపు తిరుపతిలోని భూమన ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఎంపీ గురుమూర్తితో పాటు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలతో కలిసి గోశాలకు వెళ్లేందుకు బయల్దేరిన భూమనను పోలీసులు అడ్డుకున్నారు. కేవలం గన్ మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరారు. ఈ క్రమంలో అక్కడ పోలీసులతో వైసీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు.

# హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

- మొదటి పేజీ తరువాయి

దుర్భాషలాడే ప్రమాదం ఉందని మిథున్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో, విచారణ సమయంలో మిథున్ తరపు న్యాయవాదులను సిట్ కార్యాలయంలోకి అనుమతించాలని కోర్టు ఆదేశించింది. అయితే, విచారణకు న్యాయవాదులు ఆటంకం కలిగించవద్దని తెలిపింది. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న మిథున్ రెడ్డి విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. సీసీటీవీలో కనిపించేలా విచారణ జరపాలని సిట్ ను ఆదేశించింది. ఆడియో, వీడియో రికార్డింగ్ కు అనుమతిని ఇవ్వలేమని పిటిషనర్ కు తెలిపింది. మిథున్ రెడ్డి రేపు ఉదయం 10 గంటలకు విజయవాడ సీపీ కార్యాలయంలోని సిట్ కార్యాలయానికి రావాల్సి ఉంది.

మరోవైపు మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టు ఇప్పటికే స్వల్ప ఊరటను కల్పించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించాలని మిథున్ రెడ్డిని ఆదేశించింది.

# అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు.

ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి A1 మోదీ, A2 చంద్రబాబు, A3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు... 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ న్యాయవ్యవస్థ పనితీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు. రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధన్‌ఖడ్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణు క్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

మార్చి 14-15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని,

అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు. అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

## ప్రత్యేక గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూలు తెగల వర్గాల వారి నుండి ఫిర్యాదుల స్వీకరణకై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొని అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీల స్వీకరించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్, డిఆర్ఓ ఏ.మలోల, అడిషనల్ ఎస్పీ డివి రమణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు,వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప

అన్నమయ్య జిల్లా


## ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ పనితీరు భేష్

### 16వ ఆర్థిక కమిషన్ బృందం







**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్17 :** తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు బాగుందని 16వ ఆర్థిక కమిషన్ బృందం కితాబిచ్చారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని, ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడి చెత్త ను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హెూటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంట గ్యాస్‌ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ప్రతిరోజూ ఉత్పతి అయ్యే సుమారు 25 టన్నుల భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసి ఆరు రకాలుగా గుల్ల, ఇసుకగా మారుస్తారని, ఇలా ఉత్పతి అయిన ఇసుక, గుల్ల తో పేవర్స్ తయారు చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ తడి చెత్త 150 టన్నులు, 75 టన్నులు పొడి చెత్త నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రీటెడ్ వేస్ట్ నీటిని పరిశ్రమలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

### సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్






**కడప, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెండింగ్ లేకుండా నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సచివాలయం నుండి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే లతో పాటు నియోజక వర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్ఎమ్ఈ డేటాలో ఎక్కడా తేడాలు లేకుండా చూడాలన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎంఎస్ఎంఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి సేవలను అభినందించిన ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ





**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** శ్రీవారి భక్తులకు టిటిడి అందిస్తున్న సేవలపై ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సంతృప్తిని వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం అందిస్తున్న సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని ఏపీ శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మెన్ శ్రీ వేగుల్ల జోగేశ్వర రావు వెల్లడించారు. శ్రీవారి భక్తుల సేవ నిరంతరం సేవ అని, శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా అందిస్తూ శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు, అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మెన్ శ్రీ వేగుల్ల జోగేశ్వర రావు మాట్లాడుతూ, అంచనాల కమిటీ చేసిన పలు సూచనలను పరిగణలోకి తీసుకుని మరింత నాణ్యంగా సేవలు అందించాలని సూచించారు. వైద్య సేవలపై అభినందనలు : ఇటీవల తాను శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చానని, అనుకోకుండా అనారోగ్యానికి గురై తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో చేరగా వైద్య సేవలు చాలా నాణ్యతగా, సేవాతత్వంతో అందించారని ఏపీ అంచనాల కమిటీ సభ్యులు శ్రీ పెన్మత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశ్విని ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు. టిటిడిలో అమలవుతున్న సేవలపై సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా, పరిశుభ్రత, పారిశుధ్యం - తిరుమలలో పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందుతున్నాయన్నారు.

వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సభ్యులు సూచించారు. నవతరానికి శ్రీవారి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. శ్రీవారి సేవ - రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని టిటిడి ఈవో వెల్లడించారు. వివిధ విభాగాలలో నైపుణ్యం, నిపుణుల సేవలను అన్ని విభాగాలలో అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఈవో తెలిపారు. అదే విధంగా తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలని, టిటిడి వసతి గృహాలలో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి చిత్ర పటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామివారి కీర్తనలు, గోవింద నామావళిని రాత్రి 10 గం.ల వరకు వినిపించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా, టిటిడి ఈవో సమాధానం ఇస్తూ, ఇప్పటికే ప్రత్యేక చర్యలు చేపట్టామని, మరింత పటిష్టంగా అమలు చేస్తామని ఈవో చెప్పారు.

తిరుమలలో వసతి గదుల నిర్మాణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానం ఇస్తూ, కాలం చెల్లిన భవనాల స్థానంలో కొత్త భవనాలు, మరమ్మత్తులు మినహా హైకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టలేదని వివరించారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని ఈవో తెలిపారు. కాషన్ డిపాజిట్ ను భక్తులకు సకాలంలో చెల్లించేందుకు మరింత పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఒకరి పేరుతో వసతి గది తీసుకుని మరొకరు వచ్చి ఫేస్ రికగ్నిషన్ కోసం రావడం వల్ల చెల్లింపులో ఆలస్యం కావడం మినహా, కాషన్ డిపాజిట్ ను సంబంధిత వ్యక్తులకు సకాలంలో చెల్లింపు చేస్తున్నామన్నారు. వైకుంఠం -1, 2 లలో భక్తులకు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలపై సభ్యులు అడిగి తెలుసుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ పై సభ్యులు అడిగిన సమాచారాన్ని సభ్యులకు ఈవో తెలియజేశారు.

టిటిడి ఆధ్వర్యంలో చేస్తున్న స్వామివారి, అమ్మవారి రాతి విగ్రహాల తయారీ, పంపిణీ వివరాలను సభ్యులు అడగగా, ఈవో మాట్లాడుతూ, హిందూ ఆలయాలకు 5 అడుగుల లోపు స్వామివారు, అమ్మవారి విగ్రహాలను ఉచితంగా అందిస్తామని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల ప్రాంతాలలో ఉచితంగా సప్లయ్ చేస్తామని ఈవో చెప్పారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలపై శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఏపీ అంచనాల కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంచనాల కమిటీ సభ్యులు శ్రీమతి భూమా అఖిలప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డా. వాల్మీకి పార్థసారథి, పాశిం సునీల్ కుమార్, ఏలూరు సాంబశివరావు, వరుదు కళ్యాణి, పెన్మత్స వరాహ వెంకటసూర్య నారాయణ రాజు, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ తదితర అదికారులు పాల్గొన్నారు.

## కేసుల చేదింపులో రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయి జిల్లాకు రెండవ స్థానం




**సత్య సాయి, పెన్ పవర్, ఏప్రిల్ 17 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ నేర పరిశోధనలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏబీసీడీ అవార్డులలో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసు రాష్ట్రం లోనే రెండవ స్థానం కైవసం చేసుకుంది. శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర తాలూకా గుడిబండ మండలం దిన్నేహట్టి గ్రామంలో 1998 అక్టోబర్ 2న తిప్పే స్వామి తన భార్యపై ఉన్న అనుమానంతో ఆరు నెలల బాబు (శివలింగయ్య) ను గొంతు నలిమి హత్య చేశాడు. ఈమేరకు అప్పట్లో బాబు తల్లి గుడిబండ పోలీస్ స్టేషన్లో 1998 అక్టోబర్ 18న ఫిర్యాదు చేసింది. అప్పట్లో ఈ సంఘటన సంచలనం సృష్టించ అప్పటి నుండి నిందితుని ఆచూకీ లబించ లేదు. వి.రత్న ఎస్పిగా భాధ్యతలు స్వీకరించిన తరువాత, రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో పాత కేసులు గుర్తించి వాటిని ఛేదించాలన్న సంకల్పం తో జిల్లా లో ప్రతేక పరిశోదన టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరం నవంబర్ నెలలో జిల్లా ఎస్పి గారు పోలీస్ పల్లె నిద్రను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ఈ క్రమంలో మడకశిర మండలం దిన్నేహట్టి గ్రామంలో అప్పటి ఎస్సై ముని ప్రతాప్ మరియు సీఐ రాజ కుమార్ పల్లె నిద్రలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ 26 సంవత్సరాల కిందట బాలుడి హత్య కేసు గురించి పల్లె నిద్ర లో భాగంగా ప్రజలతో విచారించగా దీనికి సంబంధించిన కొంత సమాచారం లభించింది. దాని ద్వారా ఎస్పీ గారితో సంప్రదించి జిల్లా నుండి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమైంది. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నాలుగు పోలీసు బృందాలు సాంకేతిక పరిజ్ఞానంతో 2024లో జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ఒక పెళ్లి పత్రిక ఆధారంగా బాలుడి తండ్రి తిప్పే స్వామిని అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మూడు నెలకు ఒకసారి నేర పరిశోధన విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరచిన పోలీసులకు ఏబీసీడీ అవార్డును ప్రకటిస్తుంది. ఈ విషయం లో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులకు ఈ కేసులో 26 సంవత్సరాల తరువాత నిందితుడిని అరెస్ట్ చేసినందుకు పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా అందించే ఏబీసీడీ అవార్డుల్లో శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు రాష్ట్రంలో రెండవ స్థానం లభించింది. కేసు దర్యాప్తులో సాహసం, నైపుణ్యాన్ని చూపిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ గారి బృందం మరియు పెనుగొండ సబ్ డివిజన్ మరియు మడకశిర సర్కిల్ పోలీసుల కృషిని ప్రశంసిస్తూ, రూ.60,వేల నగదు అవార్డుతో పాటు రెండవ బహుమతిని జిల్లా ఎస్పీ గారికి ప్రదానం చేశారు. బుధవారం ఈ అవార్డును విజయవాడలోని డి.జి.పి కార్యాలయంలో రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా చేతులమీదుగా, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న , సీఐడీ అడిషనల్ డి.జి.పి. రవిశంకర్, లా అండ్ ఆర్డర్ ఐ.జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీతో పాటు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, మడకశిర రూరల్ సీఐ రాజకుమార్, ఎస్సై ముని ప్రతాప్, సిబ్బందికి అవార్డుతో సత్కరించి, ప్రశంసా పత్రాలు




అందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లా పోలీసు వ్యవస్థను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఈ కేసు సాధించడంలో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన టీంను రాష్ట్ర డిజిపి అభినందించారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తహశీల్దార్‌లు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలి

### ప్రభుత్వ భూములను పరిరక్షించండి : జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్





**చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ జేసి జి.విద్యాధరి, డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్‌లతో కలసి ఆర్‌డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ లు, తదితరులతో వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనన్నారు,ప్రభుత్వ భూములను పరిరక్షించాలని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

పట్టా లేని భూమికి అనుభవ పత్రం కలిగిన వారికి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం.30ని తీసుకు వచ్చిందని, ఈ ఉత్తర్వుల ద్వారా పట్టాలేని భూములను డిసెంబర్ 2025 లోపు క్రమబద్ధీకరణకు ప్రజలకు అవకాశం కల్పించిందన్నారు. దీని పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వర్క్ షాపులో చిత్తూరు, పలమనేరు, నగరి, కుప్పం, ఆర్డిఓలు శ్రీనివాసులు, భవానీ, భవానీ శంకరీ, శ్రీనివాసులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించండి : కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** జిల్లాలో బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అక్కడే విద్యనభ్యసించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులు, మండల, నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎంఈఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆర్డీఓలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదిలోపు బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జిఓఎంఎస్.117 ప్రకారం పాఠశాల సర్దుబాటు చేసిన తరుణంలో కొంత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేటు పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సదరు జిఓలో తరువాయి 6లో..

## తిరుపతిలో హోమ్‌స్టేల మూల్యాంకన సమర్పణ



**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** ఆంధ్రప్రదేశ్‌లో హోమ్‌స్టేలను స్థాపించడానికి ప్రతిపాదిత విధానంతో పాటు తిరుపతి జిల్లాలోని హోమ్‌స్టేలపై వివరణాత్మక మూల్యాంకన నివేదికను నేటి బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కి సమర్పించారు. ఈ నివేదికను శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, తిరుపతి నుండి ప్రొఫెసర్, MBA విభాగం అధిపతి డాక్టర్ ఎం. నీరజ MBA ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. గౌతమి తయారు చేసి సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ప్రాంతీయ డైరెక్టర్ మరియు తిరుపతి హబ్‌లోని APTDC లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ కూడా ఈ సమర్పణలో పాల్గొన్నారు. పర్యాటక విధానాన్ని మార్గనిర్దేశం చేయడం, సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడం మరియు హోమ్‌స్టేల ద్వారా స్థిరమైన, కమ్యూనిటీ ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ఈ నివేదిక లక్ష్యం.



మెగా జాబ్ మేళా సత్యవేడు నియోజకవర్గం పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం.

## కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమీక్ష




**విజయవాడ పెన్ పవర్ ఏప్రిల్ 17 :** విజయవాడ ఏపీ సచివాలయంలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. చిత్తూరు జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎస్ పి.మణికంఠ చందోలు, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, సంబంధిత జిల్లా అధికారులు.

## చలివేంద్రం ప్రారంభించిన బొజ్జల రిషిత రెడ్డి



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 17 :** యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రంను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం అక్కడ వచ్చిన మహిళలకు, వేసవి తాపం తీర్చడానికి మజ్జిగ, నీరు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పేట శేఖర్ ను అభినందించారు. ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంఠ రమేష్, మహిళ అధ్యక్షురాలు సుమతి,నాయకులు వివేక్, రమేష్ బాబు, భాస్కర్ గౌడ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి గోసాల వద్ద భూమన కోసం తెలుగుదేశం ఎమ్మెల్యేల నిరీక్షణ




**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 17 :** నిన్నటిదినం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ సవాల్ విసిరిన మేరకు భువన కరుణాకర్ రెడ్డి గోశాల వద్దకు వస్తానన్న సవాలును నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు. హౌస్ అరెస్ట్ అని చెప్పి డ్రామా చేస్తున్న భూమున, వస్తానంటే ఎస్కార్ట్ ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే బొజ్జల,భూమన కులైవ్ లో కాల్ చేసిన ఎమ్మెల్యే బొజ్జల,అసత్య ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని లేకపోతే దేవుడు కూడా క్షమించడని భూమనకు తెలిపిన కూటమి ప్రజాప్రతినిధులు.

## 16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ అరవింద్ పన గారియాకి ఘన స్వాగతం









**తిరుపతి , పెన్ పవర్ ఏప్రిల్ 17 :** రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న 16వ ఆర్థిక కమిషన్ ఛైర్మన్ అరవింద్ పన గారియాకి రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌కి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్.

## కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఘన స్వాగతం



**కర్నూలు పెన్ పవర్ ఏప్రిల్ 17 :** ఉమ్మడి జిల్లాలో రెండు రోజులపాటు పర్యటన నిమిత్తం, పిన్నాపురం ప్రాజెక్ట్ సైట్, గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించేందుకుగాను సాయంకాలం 6.10 గంటలకు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్&పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,& రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషికి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి,పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ హోటల్ చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్&పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ & రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషిని మర్యాద పూర్వకంగా కలిసి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పుష్ప గుచ్ఛమంను అందజేసి స్వాగతం పలికారు.

# కలెక్టరేట్ వద్ద శ్రీకాళహస్తి నేతల ధర్నా




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 17 :** ప్రతిపక్షాల గొంతు నొక్కడం హేయమైన చర్య బి తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసు నందు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ లను చేర్చడంపై కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి చర్యలు ప్రతిపక్షాల గొంతు నొక్కి వేయడమని ఇటువంటి దుశ్చర్య పాల్పడడం వల్ల రాజ్యాంగం అబాసు పాలవుతుందని, ప్రతిపక్షాలను ఎదుర్కొనలేక ఇటువంటి కేసులు పెట్టి భయ పెట్టాలనుకోవడం సబబు కాదని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఇప్పటి నుంచే భయాందోళనకు గురవుతున్న బిజెపి ప్రభుత్వం అని తెలియజేశారు. బాలగురవం బాబు మాట్లాడుతూ ఇటువంటి కేసులతో కాంగ్రెస్ పార్టీ నీ భయపెట్టలేరని బిజెపి పార్టీ కక్షపూరితంగానే కాంగ్రెస్ పార్టీ అణచివేయాలని అగ్ర నేతలపై కేసులు బనాయిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి, తమటం వెంకట నరసింహులు, చిట్టిబాబు, ఐరాల లోకేష్ రెడ్డి, మల్లికార్జున, కర్రీముల, శివ బాలాజీ, సురేందర్ రెడ్డి,ఆంటోనీ, మునిరాజా, మహేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశము గ్లోబల్ ఎకానమీ



**పెన్ పవర్ ఏర్పేడు, తిరుపతి జిల్లా, ఏప్రిల్ 17 :** "భారతదేశం గ్లోబల్ ఎకానమీ లో : తదుపరి దశాబ్దం" అనే అంశంపై ప్రముఖ ఆర్థిక నిపుణులు, 16వ ఆర్థిక సంఘం చైర్మన్ మరియు తొలి నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అయిన డా. అరవింద్ పనగారియా తమ అమూల్య సందేశం అందించారు. గురువారం ఉదయం స్థానిక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి (ఐఐటీ తిరుపతి) ను సందర్శించి, హ్యూమానిటీస్ & సోషల్ సైన్సెస్ విభాగం వారు నిర్వహించిన సమావేశం లో 16వ ఆర్థిక సంఘం సభ్యులు మరియు ఢిల్లీ లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ మాజీ డైరెక్టర్ అయిన ప్రొఫెసర్ మనోజ్ పాండా, అలాగే ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ అరవింద్ పనగరియా మాట్లాడుతూ భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత భారత్) మారే దిశగా ఎకానమీ స్థితిని విశ్లేషిస్తూ, ప్రస్తుతం అమెరికా డాలర్లలో 2,540 అయిన భారత జాతీయ ఆదాయం 8 రెట్లు పెరిగి, భారత్ మిడిల్ ఇన్‌కం నుండి హై ఇన్‌కం ఎకానమీగా మారాలని చెప్పారు. దీన్ని సాధించాలంటే, వచ్చే 24 సంవత్సరాల్లో సగటు వృద్ధిరేటు 7.8% ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండు దశాబ్దాలలో భారత్ ఎన్నో సంక్షోభాలను అధిగమించి 8-9% వృద్ధి రేటు సాధించిందని గుర్తుచేసి, భవిష్యత్తులో మరింత స్థిరమైన అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. భవిష్యత్తులో భారత వృద్ధికి మద్దతిచ్చే మూడు ముఖ్య అంశాలను ఆయన వివరించారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటీ తిరుపతిలో జరుగుతున్న మార్పులు, పరిశోధన మరియు నావీన్యానికి కేంద్రంగా రూపుదిద్దుకున్న ఈ మూడవ తరం ఐఐటీ పురోగతిని వివరించారు. విద్యార్థులలో మూడవ వంతు మంది పీహెచ్.డి. ప్రోగ్రాములలో ఉన్నారని, అధ్యాపకులు 200 కి పైగా పరిశోధన ప్రాజెక్టులలో పాల్గొంటున్నారని తెలిపారు. మెటీరియల్ సైన్స్, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ స్టోరేజ్, ఫుడ్ టెక్నాలజీ, ప్రిసిషన్ టెక్నాలజీ వంటి ఇంటర్‌డిసిప్లినరీ రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నట్టు వివరించారు.

## తెలుగుదేశం తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం : కుప్పం అర్బన్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్





**కుప్పం/పెన్ పవర్/ఏప్రిల్ 17 :** అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కుప్పం అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఎస్. రాజకుమార్ అన్నారు. రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్న కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం మొదలైంది. కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపల్ పరిధిలో ఒకటి రెండు యూనిట్ సంస్థ గత ఎన్నికలను నిర్వహించారు. గురువారం కుప్పం మున్సిపల్ పరిధిలోని ఒకటి రెండు యూనిట్ వార్డ్ బూత్ ఇన్చార్జిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అర్బన్ అధ్యక్షులు రాజ కుమార్ మాట్లాడుతూ, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌లు కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలుగా ఉండడం మన అందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమతమూరు మాజీ సర్పంచ్ ప్రతాప్,సురేష్, నాగేంద్ర,కానిపాకం ట్రస్టు బోర్డు మాజీ మెంబర్ కానిపాకం వెంకటేష్, అర్బన్ కార్యదర్శి ఆర్ముగం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 17 :** శ్రీకాళహస్తిలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పట్టణం లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్యాస్ లీకేజీలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఇదే విషయాలను ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.

## క్రీడాకారులకు పద్మశ్రీ పద్మభూషణ్...

## దరఖాస్తుకు ఆహ్వానం...

**చిత్తూరు పెన్ పవర్ ఏప్రిల్ 17 :** భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరము గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందించబోవు అత్యున్నత పద్మ పురస్కారాలకై 2026వ సంవత్సరానికి పద్మ విభీషణ్ పద్మభూషణ్ మరియు పద్మశ్రీ అవార్డుల కొరకు అంతర్జాతీయ క్రీడల్లో అత్యున్నత ప్రతిభపాఠవాలు ప్రదర్శించిన క్రీడాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఎ.బాలాజి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో ఉన్న వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేయుచున్న క్రీడాకారులు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలుపుతు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మెయిల్ అడ్రస్ sportsinap @gmail.comకు మే నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పంపిన యెడల అర్హత గల క్రీడాకారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్ కోసం పంపిస్తామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభ పాఠవాలు చూపుతున్న జిల్లా క్రీడాకారులు తగిన గుర్తింపు కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు అర్హత గలవారు పద్మవిభూషణ్ పద్మ భూషణ్ పద్మశ్రీ అవార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## దరఖాస్తులు ఆహ్వానం...

చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్17 : వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ SAAP వారి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 41వ బ్యాచ్ M.Sc స్పోర్ట్స్ కోచింగ్ (2025-27) & పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ (2025-26) కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించ బడింది కావున మన చిత్తూరు జిల్లా నుండి ఆశక్తి గల వారు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ SAI, NSNIS, పాటియాలా వారి వెబ్‌సైట్ https://ication ఆన్ లైన్ ద్వార దరఖాస్తు చేసుకోవాలని ఎ.బాలాజి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, చిత్తూరు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## తిరుమల వేద పండిత పాఠశాలను రేపు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్, సభ్యులు సందర్శన




**తిరుమల, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గోండు సీతారామ్, జంగం రాజేంద్ర ప్రసాద్, త్రిపర్ణ ఆది లక్ష్మి, బత్తుల పద్మావతి రేపు అనగా 18-4-25 న తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వేద పండితుల పాఠశాలని సందర్శించడం జరుగుతుందని కమిషన్ సెక్రటరీ పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. 19 ఉదయం కూడా తిరుపతిలో బాలల సంరక్షణ కేంద్రాలు, వసతి గృహాలని కమిషన్ పరిశీలించ నున్నారు.

# గంజాయి సర్వేలో పాల్గొనండి




**సదుం/పెన్ పవర్/ఏప్రిల్ 17 :** ప్రతి ఒక్కరు గంజాయి సర్వేల పాల్గొనాలని సదుం ఎస్సై షేక్షావలి అన్నారు. గురువారం సదుంలో ప్రభుత్వం అందజేసినటువంటి క్యూఆర్ కోడ్ స్కానర్ను పలుచోట్ల అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ స్కానర్ ఉపయోగించి గాంజా గురించి మండలంలోని మీ అభిప్రాయాన్ని కలపాలని చెప్పారు. అదేవిధంగా గంజా పై పోలీసులు నిర్వహించే దాడుల గురించి అడగడం జరుగుతుందని దానికి మీరు ఈ స్కానర్ ద్వారా తెలపాలని కోరారు. ఈ స్కానర్ లను బస్టాండ్ లోను బ్యాంకుల దగ్గర మరియు పబ్లిక్ రద్దీ ఉన్నటువంటి ప్రదేశాలలో అతికించినట్లు చెప్పారు.

## పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన




**కుప్పం/పెన్ పవర్/ఏప్రిల్ 17 :** అగ్నిమాపక శాఖ వారోత్సవంలో భాగంగా నాల్గవ రోజుగుడిపల్లి మండలంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో అక్కడున్న స్కూల్ పిల్లలకి అగ్ని ప్రమాదాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పలు రకాలైన డెమోలు అనగా గ్యాస్ ఫైర్ కు సంబంధించిన డెమో ఆయిల్ ఫైర్ కి సంబంధించిన డెమో మరియు ఎవరైనా ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు వారిని ఎలా రక్షించాలో దానికి సంబంధించిన రెస్క్యూ మెథడ్స్ కూడా డెమో రూపంలో విద్యార్థులకు అర్థమయ్యేలా చూపించారు. అగ్ని ప్రమాదం నివారణకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుప్పం అగ్నిమాపకేంద్రాధికారి డి. ప్రవీణ్ కుమార్ వారి సిబ్బంది ఆర్. మోహన్, జయ కుమార్, జి. నరేష్, కే. కృష్ణయ్య, వి .విజయ, సి.రఘుపతి, కే.మణి, కే.రఘుపతి, సీకే రామ్మూర్తి పాల్గొన్నారు.

## ఆకేపాటి కి ఆహ్వానం... గంగమ్మ జాతర కమిటీ



**అన్నమయ్య పెన్ పవర్ ఏప్రిల్ 17 :** సానిపాయ గంగమ్మ జాతరకు వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు శ్రీ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన బివి రమణ, సురేంద్ర, తిమ్మయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. వచ్చిన వారికి ఆయనే స్వయంగా అల్పాహారం ఏర్పాటు చేశారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 17 :** తనపై నమ్మకం తో నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యేగా విజయం అందించారాని వారి సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం పి ఆర్ గెస్ట్ హౌస్ లోనియోజకవర్గం ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులను ఆయన స్వీకరించారు. వినతులు స్వీకరించిన ఆయన అక్కడే ఉన్న ఆయ శాఖ ల అధికారులకు సమస్యలు పరిష్కారం కోసం ఆదేశించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**తిరుపతి/పెన్ పవర్/ ఏప్రిల్ 17 :** తిరుపతి ఈస్ట్ సెక్షన్‌లో గల 33/11 కె.వి.ఆల్ ఫీడర్స్ మరమ్మతులు కారణంగా విద్యుత్ లైన్లను తొలగించుటకు మరియునిర్వహణకు శుక్రవారం ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరాఈస్ట్ సెక్షన్ నందు 11 కె.వి. కొర్లగుంట, 11 కె.వి. వినాయక నగర్ , 11 కె వి. తుడ రోడ్డు , 11 కె.వి. తాతయ్య గుంట తదితర పరిసర ప్రాంతాలలో విద్యుత్ నిలిపి వేయబడును అని ఏపి. ఎస్పీ.డి.సీయల్ ఆపరేషన్ టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్‌హెచ్‌విఎస్ జిల్లా అధ్యక్షులుగా సుందర కుమార్




**తిరుపతి/పెన్ పవర్/ఏప్రిల్ 17 :** రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన (ఆర్‌హెచ్‌విఎస్) జిల్లా అధ్యక్షులుగా కీర్తిపాటి సుందర్ కుమార్‌ను నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు తెలిపారు. గురువారం స్థానిక మన తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అయోధ్య ప్రధాన కేంద్రంగా ఏర్పాటైన రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ముఖ్య సంరక్షకులు మహంతు వైదేహి వల్లభ శరన్ దాస్ మహారాజ్, జాతీయ అధ్యక్షులు రమేష్ చంద్ర ద్వివేది (రాజు భయ్యా), జాతీయ ప్రధాన కార్యదర్శి నవీన్ చంద్ర శుక్ల లచే నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. హిందూ సామ్రాజ్యం లో రామ రాజ్య స్థాపన కోసం, సనాతన హైందవ ధర్మాన్ని, ఆధ్యాత్మిక భావాలను క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు చేరాలనే సంకల్పంతో శ్రీవారి పాదాల చెంత తిరుపతి నుంచి శ్రీరామ రథయాత్రను ఈ ఏడాదిలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రామ రాజ్య స్థాపనే ఎజెండాగా ఏర్పాటైన ఆర్ హెచ్ వి ఎస్ వేగవంతంగా అడుగులు వేస్తోందన్నారు. ఈ నెలలో ఆర్ హెచ్ వి ఎస్ ప్రాంతీయ కార్యాలయాన్ని తిరుపతి నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. తిరుపతి నుంచి శ్రీరామ రథయాత్ర ప్రారంభమై అయోధ్య వరకు కొనసాగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూపీ ముఖ్యమంత్రి వర్యులు యోగి ఆదిత్యనాథ్ లతోపాటు శ్రీలంక, మారిషస్ ప్రధానులు, నేపాల్ కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత ఎంపీ అనిత దేవి సాహూ,తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉపసభాపతి రఘురామకృష్ణమ రాజు ( ఆర్ ఆర్ ఆర్) ఇతర ప్రముఖులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు సుందర కుమార్ మాట్లాడుతూ హైందవ ధర్మం కోసం, ఆధ్యాత్మిక చింతన కోసం, శ్రీరామ రాజ్య స్థాపన కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ మహా యజ్ఞంలో తమకు భాగస్వామ్యం కలగడం దైవ సంకల్పంగా భావిస్తూ తమ వంతు శక్తివంచన లేకుండా ఆర్ హెచ్ వి ఎస్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ హెచ్ వి ఎస్ ఆధ్వర్యంలో సీతా సమేత శ్రీరామ సేవకులను అతి త్వరలో నియమించనున్నట్లు గిరి రాజు తెలిపారు. తిరుపతి నుంచి ప్రారంభమయ్యే శ్రీరామ రథయాత్ర విజయవంతా నికి ఇప్పటినుంచి ప్రణాళికాబద్ధం గా వ్యవహరించి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తమకు ఈ బాధ్యత అప్పగించినందుకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ చంద్ర ద్వివేది (రాజు భయ్యా), నవీన్ చంద్ర శుక్ల, దక్షిణ భారతదేశ బాధ్యులు కృష్ణ కిషోర్, రాష్ట్ర అధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు,ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ రాజు, టీటీడీ కాంట్రాక్టర్ గిరిరాజు లకు అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు






**కర్నూలు. పెన్ పవర్ ఏప్రిల్ 17 :** ఉమ్మడి కర్నూలు జిల్లాలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం కర్నూలు ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ &పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ & రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి, ప్రహ్లాద్ జోషిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, గ్రీన్ కో ప్రాజెక్ట్ ప్రతినిధులు, ఓర్వకల్లు మండలం తహశీల్దార్, తదితరులు.

## స్థానిక సంస్థల ప్రతినిధులుతో సమావేశమైన 16వ ఆర్థిక సంఘం సభ్యులు






**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్17 :** తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరం నందు గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులు డా. మనోజ్ పాండా, రిత్విక్ పాండే, అన్నే జార్జ్ మ్యాథ్యూ, కేకే మిశ్రా, అభయ్ మీనన్, ఆదిత్య పంత్, అమృత తదితర సభ్యులు. పాల్గొన్న ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, అడిషనల్ సెక్రటరీ ఫైనాన్స్ జె. నివాస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శశిభూషన్ కుమార్, డైరెక్టర్ పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కృష్ణతేజ, ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జెసి శుభం బన్సల్ తదితరులు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల గ్రామీణ స్థానిక సంస్థల నుండి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ లు పాల్గొనగా అర్బన్ లోకల్ బాడీస్ ప్రతినిధులు మునిసిపల్ మేయర్, చైర్మన్ లు పాల్గొన్నారు. ప్రస్తుతం అమలవుతున్న వ్యవస్థపై వివరిస్తూ గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు కేంద్రం నుండి నిధుల విడుదల, ఆపన్న హస్తం కొరకు, పట్టణ స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ తదితర ముఖ్యమైన అంశాలపై కేంద్రం నుండి నిధుల విడుదల కోసం, ఆర్థిక సాయం కొరకు కమిషన్ దృష్టికి గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తీసుకెళ్ళారు.

## పంచాయతీ రాజ్ వ్యవస్థ బలంగా ఉండాలంటే, జిల్లా పరిషత్తులు పరిపుష్టిగా ఉండాలి




**తిరుపతి/ పెన్ పవర్/ ఏప్రిల్ 17 :** తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 16 వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్. అరవింద్ పనగారియా అధ్యక్షతన నిర్వహించిన 16 వ ఆర్థిక సంఘ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జిల్లా పరిషత్ సభ్యుల తరపున సత్యవేడు జెడ్పీటీసి ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలు, పంచాయతీరాజ్ సంస్థలు అభివృద్ధి సాధించాలంటే జిల్లా పరిషత్తులు బలంగా ఉండాలని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియను కోరారు. అలాగే జిల్లా పరిషత్తులకు స్వయం సమృద్ధి నిధులు సమకూరేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జిల్లా పరిషత్తుల తరపున సత్యవేడు జడ్పీటీసి సభ్యులు విజయలక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి విన్నవించారు. ఈ ప్రతిపాదనకు 16వ ఆర్థిక సంఘం సభ్యులు అన్నీజార్జ్ మాద్యూ మరియు అజయ్ నారాయణ్ జాహులు మద్దతు పలికి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ సుభాం భంసాల్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా సిఇఓ రవికుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించాలి

### -జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** ఏప్రిల్ 19 వ తేదీన నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను విజయ వంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, వాట్సాప్ గవర్ననెన్స్ అంశాలపై జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, మండల అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3వ వారంలో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్ ఈ వేస్ట్ కలెక్షన్ గా ప్రభుత్వం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల ఎలెక్ట్రానిక్ వేస్ట్ ను సేకరించి డిస్పోస్ చేయాలన్నారు. ఇందుకోసం మున్సిపాలిటీలలో రెడ్యూస్ రీసైకిల్ & రీయూస్ సెంటర్లను ఉపయోగంలోకి తీసుకొని రావాలన్నారు...కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని మున్సిపాలిటీలతో పాటు గూడూరు నగర పంచాయతీలలో కూడా రెడ్యూస్ రీసైకిల్ & రీయూస్ సెంటర్లను కలెక్షన్ పాయింట్లుగా పెట్టుకోవాలన్నారు.. అదే విధంగా పంచాయతీలో కూడా ఒక సెంటర్ ను ఎలెక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకోవాలన్నారు.. గ్రామాలలో ఎక్కువ ఎలెక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ పాయింట్ లు ఉండవు కాబట్టి అన్నిటిని కలిపి అర్బన్ సెంటర్ కు తీసుకొని వచ్చి వాటిని డిస్పోస్ చేయాలన్నారు... ఆదోని, ఎమ్మిగనూరు కలెక్షన్ పాయింట్లు ఆదోనిలో ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. కర్నూల్ డివిజన్ కి సంబంధించిన ఈ వేస్ట్ కలెక్షన్ ను కర్నూలు మున్సిపాల్టీ కి తరలించాలన్నారు. ఆదోని లో కలెక్ట్ చేసిన వాటిని డిస్పోస్ చేసిన తర్వాత కర్నూలు మున్సిపాల్టీ కి తరలించారన్నారు... ఈ కార్యక్రమాలను మొక్కుబడిగా కాకుండా శ్రద్ధతో నిర్వహించాలన్నారు.. అదే విధంగా ఎక్కువ మొత్తంలో ఈ కార్యక్రమాలను మీడియా రూపంలో కవరేజ్ చేయించి పెద్ద ఎత్తున్న ప్రచారం చేయించాలన్నారు. ఎలెక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ కి సంబంధించి సేఫ్ కలెక్షన్ , సేఫ్ డిస్పోసల్ పై స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని

జాయింట్ కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా, జిల్లా పరిషత్ సీఈఓ, డిపిఓ లను ఆదేశించారు... ఎలెక్ట్రానిక్ వేస్ట్ మీద అవగాహన కల్పించే విధంగా శనివారం పెద్ద ఎత్తున క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు అదేవిధంగా వాట్సాప్ గవర్ననెన్స్ కి సంబంధించి క్యాంపెయిన్ కూడా కండక్ట్ చేయాలన్నారు.. ఇందుకు సంబంధించిన పాంప్లెట్లు కూడా రావడం జరిగిందని వాటిని సచివాలయం వారిగా పంపిణీ కూడా చేస్తున్నారని ప్రతి ఇంటికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు......రోజు వారిగా ఎన్ని ఇళ్లకు ఇచ్చారనే వివరాలను కూడా ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 'ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహం విజిట్




**పెన్ పవర్ కడప ఏప్రిల్ 17 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహమును, ప్రభుత్వ పరిశీలన గృహమును విజిట్ చేయడం జరిగినది. పరిసరాలను, జీవన పరిస్థితులు, భద్రత మరియు భద్రత ఆరోగ్యం మరియు పరిశుభ్రత ఆహారం మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించి పిల్లలు ఏ ఏ తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు, తరగతి గదులలో విద్యార్థులు అభ్యసిస్తున్న పాఠ్యాంశాలను పరిశీలించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వేసవిలో పిల్లల విద్యా ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు, పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏదైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము మరియు ప్రభుత్వ పరిశీలన గృహము సూపరింటెంట్ వీరయ్య, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్ యాదవ్, వైద్యాధికారిణి లక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ప్రతినిధులు, వాణిజ్య, పారిశ్రామిక వేత్తలతో సమావేశమైన ఆర్థిక కమిషన్ చైర్మన్




**తిరుపతి, పెన్ పవర్ 17ఏప్రిల్ :** 16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు తిరుపతి జిల్లా సచివాలయం నందు గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులు, వాణిజ్య మరియు పారిశ్రామిక వేత్తలతో సమావేశమైన విజువల్స్.

## హెూమ్ అఫ్ హెూమ్ అనాధ ఆశ్రమం పుల్లా రెడ్డి కాలేజీ బ్యాక్ సైడ్




**కర్నూలు పెన్ పవర్ ఏప్రిల్ 17 :** జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, LSUM కమిటీ సభ్యులైన శివరాం, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్‌లు కలసి బుధవారం కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ బ్యాక్ సైడ్ నందు గల హెూమ్ అఫ్ హెూమ్ అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు. ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలోని రికార్డులును అలాగే పరిశుభ్రతను పరిశీలించారు. వారికీ అందుతున్న ఆహార, వైద్య సదుపాయల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికీ న్యాయ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించు కున్న ఎమ్మెల్యే సతీమణి

### ఎమ్మెల్యే భార్య రిషితా రెడ్డికి స్వాగతం పలికిన ఆలయ అధికారులు

**పెన్ పవర్ శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన ముత్యాలమ్మ జాతర సందర్భంగా, జిల్లా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భార్య రిషితా రెడ్డి బుధవారం ముత్యాలమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సభ్యులు అమ్మవారి ప్రసాదాలను రిషితా రెడ్డికి అందజేశారు.

**పూజలు, ప్రార్థనలతో అమ్మవారిని కొలిచిన రిషితా:** రిషితా రెడ్డి ఉదయం ముత్యాలమ్మ ఆలయంలోకి చేరుకుని, విధివత్తుగా పూజలు చేసుకున్నారు. ఆమె భక్తిగా అమ్మవారిని ప్రార్థించడంతోపాటు, ఆలయ అధికారులు, పురోహితులు ఆమెకు మంగళహారతులు ఇచ్చారు. దర్శనం అనంతరం, ఆలయ వైపు రిషితాకు ప్రత్యేకంగా అమ్మవారి ప్రసాదాలు (కుంకుమ, చందనం, పూలమాలలు) సమర్పించారు.

**భక్తులకు సౌకర్యాలు పెంచండి ఆలయ అధికారులను కోరిన రిషితా రెడ్డి :** ఈ సందర్భంగా రిషితా రెడ్డి ఆలయ అధికారులతో మాట్లాడుతూ, "ముత్యాలమ్మ అనేది శ్రీకాళహస్తి ప్రాంత భక్తులకు ఆధ్యాత్మిక ఆధారం. ఈ ఆలయ పరిరక్షణ, భక్తుల సౌకర్యాలు మరింత పెంపొందించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఆలయ వైపు ఈ కార్యక్రమాన్ని సుసంపన్నంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పురోహితులు, ట్రస్ట్ సభ్యులు, శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ముత్యాలమ్మ జాతర కార్యక్రమాలు ఈ వారం పొడవునా జరుగుతున్నాయి.

**విశేషం :** ముత్యాలమ్మ ఆలయం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చారిత్రక అనుబంధ ఆలయాలలో ఒకటి. ప్రతి సంవత్సరం జాతర సందర్భంగా భక్తులు ఎక్కువ సంఖ్యలో దర్శనాలకు వస్తుంటారు.

## ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదంపై ఎస్సీ కమిటీ హర్షం



**పూతలపట్టు/పెన్ పవర్/ఏప్రిల్ 17 :** కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న. చారిత్రాత్మక నిర్ణయానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించడంపై పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది. గురువారం పూతలపట్టు మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మాల మాదిగలను దృష్టిలో పెట్టుకొని వర్గీకరణకు ఆమోదం తెలిపాడని వారు తెలిపారు.చంద్రబాబు నాయుడు అందరికీ న్యాయం చేసాడని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కోదండయ్య . పార్లమెంట్ అధికారి ప్రతినిధి గురుస్వామి.మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సుబ్బరాజులు ప్రధాన కార్యదర్శి హరిబాబు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శినాగేంద్రబాబు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వీరభద్రయ్య, యం.పి.టీ.సి బాలరాజు.నాయకులుబుజ్జయ్య, ముత్తు, గోపి ఏన్. వెంకటస్వామి, సుబ్బమణ్యం, శరణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని సిఎస్ కు నివేదించారు. గ్రామీణ/ మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక డ్రైవ్ తో చేపట్టడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాలలో చెత్త సేకరణ పోగయ్యే ప్రదేశాలను గుర్తించి చెత్తాచెదారం తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీఎస్ కు నివేదించారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం, చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్లను సూచించారు.

## బిజెపి తీర్థం తీసుకున్న బీసీ సామాజిక వర్గ నాయకులు





**ధర్మవరం రూరల్, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** ధర్మవరం రూరల్ మండలం దర్శినమాల గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు ఎం.ధనుంజయ, ఎం.నరేష్ మరియు నడిమిగడ్డ పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్, బాల సూర్యనారాయణ, ఆదినారాయణ, హారి, అంకె నారాయణ, రామాంజి గార్లు వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు, అంబటి సతీష్ మరియు రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ అభివృద్ధిని చూసి, అందులో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో బీసీ సామాజిక వర్గ నాయకులు ఎం.ధనుంజయ, ఎం.నరేష్ మరియు నడిమిగడ్డ పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్, బాల సూర్యనారాయణ, ఆదినారాయణ, హారి, అంకె నారాయణ, రామాంజి గార్లు వారి అనుచర వర్గంతో కలిసి బీజేపీలో చేరారు అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి, అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది, ప్రజల కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి బీజేపీలో గౌరవస్థానం ఉంటుంది" అని అన్నారు. మరియు రానున్న రోజుల్లో మరింత మంది బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని కూడా హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మవరం రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, అంబటి సతీష్, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఏకిల లక్ష్మీనారాయణ, నేలకోట రాము, జూటూర్ వెంకటేష్, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, పోతుకుంట రాజు, గొట్లూర్ అనిల్, ఓం ప్రకాష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ పరిశ్రమలు, సీఈటీపీ ప్రాంగణాన్ని సందర్శన



**పెన్ పవర్ కడప ఏప్రిల్ 17 :** ఉదయం పొల్లం రెడ్డి దినేశ్ రెడ్డి, ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ వారు, కడప జిల్లాలో సిమెంట్ పరిశ్రమలు మరియు సీఈటీపీ ప్రాంగణాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (APEMCL) ఛైర్మన్ 2025 ఏప్రిల్ 16 మరియు 17 తేదీలలో వైఎస్ఆర్ కడప జిల్లాలో ప్రమాదకర వ్యర్థాల సహ-ప్రాసెసింగ్ మరియు నిర్వహణ పద్ధతులను పరిశీలించేందుకు అధికారికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (APPCB) నుండి పర్యావరణ ఇంజనీర్ పాల్గొన్నారు. ఈ సందర్శనలో భాగంగా, ఛైర్మన్ 2025 ఏప్రిల్ 16న మైలవరం మండలంలోని చిన్నకోమెర్ల గ్రామంలో ఉన్న ఎం/ఎస్ దాల్మియా సిమెంట్ (బి) లిమిటెడ్ మరియు ఎర్రగుంట్లలోని ఎం/ఎస్ జువారి సిమెంట్ లిమిటెడ్ సదుపాయాలను తనిఖీ చేశారు.

2025 ఏప్రిల్ 17న ఛైర్మన్ చిలమకూరులోని ఎం/ఎస్ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌ను సందర్శించారు. తనిఖీల సమయంలో మూడు సిమెంట్ తయారీ యూనిట్లలో చేపడుతున్న సహ-ప్రాసెసింగ్ కార్యకలాపాలను ఆయన సమీక్షించడమే కాకుండా, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ కోసం రూపొందించిన ఏపీఈఎంసీఎల్ ఆన్‌లైన్ పోర్టల్ అమలు మరియు ప్రభావాన్ని పరిశీలించారు. అంతేకాకుండా, గౌరవ ఛైర్మన్ ప్రత్యామ్నాయ ఇంధనాలు మరియు ముడి పదార్థాల కేంద్రాన్ని (AFRF) కూడా సందర్శించి, సిమెంట్ కిలన్స్‌లో అనుసంధానించబడిన ద్రవ ప్రమాదకర వ్యర్థాల సహ-ప్రాసెసింగ్ వ్యవస్థను సమీక్షించారు. అనంతరం, గౌరవ ఛైర్మన్, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ శ్రీనివాసులు రెడ్డి మరియు ఏపీపీసీబీ పర్యావరణ ఇంజనీర్‌తో కలిసి APIIC ద్వారా కేటాయించిన సాధారణ ఎఫ్లువెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (CETP) నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. తరువాత, కోప్పర్తిలోని Mega Industrial Park (MIP) వద్ద పరిశ్రమల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సమావేశం నిర్వహించబడింది, ఇందులో పరిశ్రమల అవసరాలు మరియు సమస్యలపై చర్చించడమే కాకుండా, వాటికి పరిష్కారాలను పొందికగా సమీక్షించారు.

## గోపాలకృష్ణాపురం గ్రామానికి స్మశానం ఏర్పాటు చేయాలి

### గ్రామస్తులు, సిపిఎం ర్యాలీ, ధర్నా




**పుత్తూరు/పెన్ పవర్/ ఏప్రిల్ 17 :** రూరల్ మండలం గోపాలకృష్ణ పురం గ్రామపంచాయతీ గ్రామ ప్రజలకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని. అక్రమ గ్రావెల్ అరికట్టాలని. పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీలకు వెంటనే మంజూరు చేయాలని. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు. ఆర్ వెంకటేష్ ఆధ్వర్యంలో. గురువారం ధర్మరాజులు ఆలయం నుంచి ర్యాలీగా విచ్చేసి. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరు ర్యాలీ గా విచ్చేసి పుత్తూరు



తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చి న గోపాలపురం కృష్ణాపురం ఎస్టి కాలనీకి స్మశాన ఏర్పాటు చేయలేకపోవడం సిగ్గుచేటని ఆరోపించారు. అక్రమ గ్రావెల్ తోకాలు విపరీతంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్న ఇక్కడున్న అధికారులు పట్టించుకోలేదని అన్నారు. స్థానిక ప్రజలు. ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం తగదని అన్నారు. రైతు సాగులో ఉన్న 35/2 సర్వే నంబరు 40 సంవత్సరాలు సాగులో ఉన్న భూమిని కొంతమంది భూస్వాములు అక్రమంగా పట్టా చేసుకున్నారని దాని రద్దు చేసి గోపాలకృష్ణాపురం ఎస్టీలకు ఇవ్వాలని కోరారు. అనంతరం సిపిఎం పుత్తూరు పార్టీ కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు మున్సిపాలిటీలో గాని గ్రామాల్లో గాని స్మశాన సమస్యలు పరిష్కారం కాలేదని అక్రమలకు గురి అయిన స్మశానాలను కాపాడాలని డిమాండ్ చేశారు, పేదలకు రెండు సెంట్లు ఇవ్వాలంటే ముందుకు రావడం లేదు. పెత్తందారులకు మాత్రం వేల ఎకరాలు అధికారులు ముగ్గు చూపుతున్నారు. ఈ ఓటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య. సిపిఎం నాయకులు ఏ మునిరాజా, ఏ విజయ్, శ్రీనివాసులు, శివ, సర్పంచ్ వేలాయుధం, గ్రామస్తులు వెంకటరత్నం, రామచంద్రయ్య, ఆనందయ్య, కాంతారావు, అంజయ్య, బాలరాజు, గణేష్, రాగమ్మ, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, సుబ్బలక్ష్మి అమ్మ, భారతి, గుణ పాల్గొన్నారు..

## రెవెన్యూ అంశాలపై తాసీల్ధార్లు ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** రెవెన్యూ అంశాలపై తాసీల్ధార్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ, రీసర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డోన్ ఆర్డీఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని తాసిల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంతి రెండు రోజుల పాటు రోజుకు 11 గంటల చొప్పున అభివృద్ధిపై సమీక్ష చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటి ? వాటిని మండల స్థాయిలో ఏవిధంగా అమలు అవుతున్నాయో అనే అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారని... ఈ మేరకు రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో మెరుగైన రీతిలో సర్వీసులు అందించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూములు గుర్తించడంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు వున్నాయని... ఇందుకు తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి భూముల విస్తీర్ణం, సంబంధిత భూములు ఏ సర్వే నెంబరులో వుందో తెలుసుకోవడానికి ఇన్వెంటర్ రిజిస్టర్లు నిర్వహించాలని తాసిల్దార్లను ఆదేశించారు. గుజరాత్ రాష్ట్రంలో ఒక్క సెంటు ప్రభుత్వ భూమి ఉన్న కూడా వారు గుర్తించి ఆన్లైన్ లో నమోదు చేయడం వల్ల ఎక్కువ శాతం పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో విఆర్ఓ నుండి కలెక్టర్ స్థాయి వరకు భూ సమస్యలు ఏంటి ? వాటి పరిష్కారం సూచిస్తూ 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ మంత్రి విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ 30వ తేదిలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కు 90 శాతం రెవెన్యూ అంశాల పరిష్కారం కోసం రావడం జరుగుతుందన్నారు. ఆర్డీఓలు, తహశీల్దార్లు పరిష్కారం చేసే అంశాలు కూడా జిల్లా కేంద్రానికి రావడం ఏంటి అని ? ప్రశ్నించారు. కేవలం సుమోటో కేసులు మాత్రమే పరిష్కరించేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిఓ.ఎం. ఎస్.నెం.30 ప్రకారం 150 చదరపు అడుగుల వరకు ఆక్రమణలకు గురైన భూములు నియమ నిబంధనల మేరకు ఉచితంగా క్రమబద్ధీకరణ కొరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రైవేటు భూములను 22(ఎ) కింద మార్పులు చేస్తే సంబంధిత తాసిల్దార్ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ లో ఒకరి పేరుకు బదులు ఇంకొకరి పేరు మీద అనుచితంగా మార్పులు, చేర్పులు చేస్తే కూడ సంభవిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ల్యాండ్ అలినేషన్, ప్రైవేటు భూమిని 22(ఎ)లో చేర్చడం, ల్యాండ్ రెగ్యులరైజేషన్, అసైన్మెంట్ భూములు, ఆర్ఓఆర్-వెబ్ ల్యాండ్ తదితర రెవెన్యూ సమస్యల పరిష్కారంపై కలెక్టర్ సంపూర్ణ అవగాహన కల్పించారు.



తిరుమలలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్న దృశ్యాలు

## పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించండి : కలెక్టర్ రాజకుమారి గణియా

(3వ పేజీ తరువాయి) సవరణలు చేస్తూ ప్రజా ప్రతినిధులు, పేరెంట్స్ కమిటీతో చర్చలు జరిపి ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఒకటవ తరగతిలో చేరాలనుకున్న అంగన్వాడీ పిల్లలను గుర్తించి చేర్చేలా స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంఈఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మిగతా పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి విద్యను అందిస్తున్నాం, వారికి అందించే భోజన సదుపాయం, వారికి కల్పించే భద్రతా ప్రమాణాలపై పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడి పిల్లలు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు పోషణ్ పక్వాడ ఉత్సవాలు :** ఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషణ్ పక్వాడ ద్వారా పౌష్టికరమైన ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా రక్తహీనత, ఎదుగదల లోపం, అనీమియా ఉండకుండా సంపూర్ణ ఆరోగ్యంగా పిల్లలు ఉండే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మునగాకు తినడం వల్ల రక్తహీనతకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు.

## మాస్టరుతో ఎలా ప్రవర్తించాలి?







పెన్ పవర్ కృష్ణారెడ్డి కడప

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 17 :** ఆయనను చూసుకునేందుకు ఎవ్వరూ లేనప్పుడు, నీరు పోయని ఎండిపోయిన మొక్కలా వాలిపోయిన ఆయన, తనను ప్రేమించే వారెవరైనా తన దగ్గరికి వచ్చినప్పుడు, నీరుపోయగా ప్రాణంపోసుకున్న మొక్కలా తక్షణమే హుషారుగా తయారయ్యేవారు. అందుకని, ఆయనలో దివ్యత్వం ఉందా లేదా అనే దాన్ని గురించి నేను పట్టించుకోలేదు. ఇవన్నీ నా దృష్టిలో అర్థంలేనివి. ఎందుకంటే, ఆయనే స్వయంగా ఋతవాణిలో వ్రాసినట్లుగా, ఆయనకు ఏదైనా కలిగింది అంటే అది కేవలం వారి గురుదేవులు లాలాజీ ద్వారానే. ఈ సందర్భంలో ఆయన ఒక అతిముఖ్యమైన ప్రశ్నవేశారు. "ఒంటరిగా నిరాశతో,దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు, నన్ను ఎవ్వరూ పట్టించుకోలేదు. నన్ను చూసేందుకు ఏ దేవుడు వచ్చాడు? నామీద ఎవరైనా జాలిపడి ఆదుకున్నారంటే, ఆయన నామాస్టారే, కేవలం నా మాస్టరొక్కరే. నేను భగవంతుని గురించి తెలుసుకున్నానూ అంటే, అది కేవలం వారి కృపవల్లనే అని బాబూజీ అంటూ "ఇప్పుడు నేను ఎవరికి కృతజ్ఞుడనై ఉండాలి. భగవంతునివా? లేదా నా మాస్టారుకా?" అని ప్రశ్నించారు. బాబూజీ స్వయంగా అడిగిన ఈ ప్రశ్న కంటే మరింత స్పష్టంగా, వివరంగా మనకు తెలియజేసేది వేరేది ఏదీ ఉండ జాలదు, బాబూజీకి భగవంతునికి, మాస్టారుకూ మధ్య తేడా లేదు. తన మాస్టారే తప్ప వేరొకరు ఆయనకు అద్యులు, అంతిములూకాదు. బాబాజీకి వేరెవరూ తన గురుదేవుని కంటే ముఖ్యులు కారు. అటువంటి సంబంధాన్ని మీరు పెంపొందించుకోవాలి. మతాలు మొదలైన వాటి గురించిన ప్రశ్నలన్నీ వ్యర్థం. మాస్టారు లేకపోతే ఆ మతం ఎందుకు పనికొస్తుంది? గురువు ఉన్నప్పుడు ఇక మతం ఎందుకు? మనము దీనిని పూర్తిగా మన హృదయంతో చూడాలి తప్ప మన తల (బుద్ధి)తో కాదు. ఎందుకంటే, బాబూజీని ప్రేమిస్తున్నామని అందరూ అంటారు. ఆయన్ని చూడగానే అందరూ ఏడుస్తారు. కానీ మనము ఇంకా దేనినో సాధించడం,దేనినో పొందడం వంటి పూర్తిగా మానవ స్వభావమైన ఈ ఆలోచనలతో, బలహీనతలతో మరింత భారంగా తయారవుతున్నాము. ఎన్నో వేల మంది ఆయన దగ్గరికి వస్తున్నా కనీసం వెయ్యిలో ఒక్కడు కూడా దాని అర్థాన్ని తెలుసుకోలేక పోవడం చూసి నిజంగా నాకు గుండె పగిలిపోతోంది. అందుకని ఈ దివ్యత్వము-గొప్పదనము బుద్ధి-జ్ఞానము వంటి వాటిని పట్టుకుని మనము పెడత్రోవ పట్టకూడదు. గొప్పదనము, విశిష్టత, వివేకము వంటివి ఎన్నో మానవులకందరికీ ఉంటాయి. తనలో దివ్యత్వము లేని మానవుడుగానీ, స్త్రీగానీ ఎవరైనా ఉన్నారా? అది లేకుండా మనము ఉండలేము. వీధుల్లో గానీ, ఇళ్ళల్లో గానీ వెలుగుతున్న ప్రతి లైటులోనూ విద్యుత్తు ఉంటుంది. అది 40 వాట్ల బల్బు కావచ్చు, లేదా 2000 వాట్ల బల్బు కావచ్చు ు దానిని వెలిగించే విద్యుత్తులో తేడా ఏమీ ఉండదు. దానిని ప్రకాశింపజేసే మౌలికతత్త్వం (విద్యుత్తు) లేకుండా అది ఉండజాలదు (బల్బు వెలగదు). కాబట్టి మనందరిలోనూ దివ్యత్వం ఉంది. మరి అయితే మాస్టారులోగల గొప్పదనమేమిటి? అని అడగవచ్చు. మనలో కంటే ఎక్కువ దివ్యత్వాన్ని ఆయన కలిగి ఉన్నారు. దాదాపుగా ఆయన పూర్తిగా, సంపూర్ణంగా దివ్యత్వంతో నిండి ఉన్నారు. - కానీ మనము కేవలం ఈ భూమిపై జీవించి ఉండేందుకు అవసరమైనంత అతి తక్కువ దివ్యత్వాన్ని మాత్రమే కలిగి ఉన్నాము అని చెప్పవచ్చు. జ్ఞానానికి కూడా ఇదే వర్తిస్తుంది. మనిషి ఎంత తెలివి తక్కువవాడైనా, ఎంతటి అజ్ఞాని అయినా, అతనిలో ఎంతో కొంత జ్ఞానం ఉండి తీరాలి. ఎంత అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నా, ఎంతో కొంత ఆరోగ్యం ఉండి తీరాలి. లేదంటే, అతడు జీవించి ఉండడు. అందుకని మాస్టారులో ప్రతీదీ పరిపూర్ణంగాను, మనలో ప్రతీదీ ఇంకా అసంపూర్ణంగానూ ఉంది అనే ఈ నిశ్చిత అభిప్రాయానికి నేను వచ్చాను.నాకు తెలిసినంతవరకూ కేవలం మాస్టారుతో ఆధ్యాత్మిక సంబంధాన్ని కలిగి ఉండటం వల్లనే మనలోని ఈ అసంపూర్ణత (లోటు) అన్ని విధాల పరిపూర్ణంకాగలదు. మన ఇంట్లో సీసాలో చక్కెర నింపే గృహిణి లాంటిదే ఇది. సీసాలో చక్కెర దాదాపుగా నిండు కోగానే ఆమె మరికొంత చక్కెర కొని సీసాలో పోస్తుంది. కాబట్టి, నా దృష్టిలో ఆధ్యాత్మికత్వం అంత సులువైనపని. కాకపోతే మనము దానిలో నింపేందుకు చక్కెర కొనవలసి వుంటుంది. కానీ మాస్టారులో ప్రతీదీ అపరిమితంగా ఉంటుంది కాబట్టి సంఖ్యతో నిమిత్తం లేకుండా, వారినందరినీ పరిపూర్ణంగా చేస్తూనే ఉండగలరు. అందువలన అడగాల్సిన అవసరంగానీ, ప్రార్థించవలసిన అగత్యంగానీ లేదు. ఆకలిగా ఉన్న పిల్లవానికి తల్లి తిండిపెట్టడం లాంటిదే ఇది. అన్నం పెట్టమని ఆ పిల్లవాడు అడగాల్సినపని లేదు. దయానే చెప్పినట్లుగా, మనము ప్రేమించేవాళ్ళ అవసరాలను సహజ సిద్ధంగానే గ్రహించగలుగుతాము. అది మన గురించిన విషయం. మనము అడగకుండానే మనకేది అవసరమో మాస్టారు తెలుసుకోలేరా? మనల్ని నింపకుండా, ఖాళీగా బయటకు పంపెయ్యడానికేనా ఆయన అక్కడ ఉన్నది? అందుకని, కోరడం, అర్థించడం, యాచించడం, గద్దించి అడగడం - ఇవన్నీ నా దృష్టిలో అవివేకమైనపనులే. మన్నించాలి, ఇవి తెలివి తక్కువ పనులని నేను మళ్ళీ చెపుతున్నాను. ఉతికిన బట్టను బయట ఎండలో ఆరవేసి, "సూర్యుడా! దయచేసి ఈ బట్టను ఆరబెట్టు "నా బట్టను ఎండబెట్టు" అని సూర్యుడిని ప్రార్థించడం లాంటిదే ఇది. సూర్యుడికి ఏమాత్రం జ్ఞానమున్నా,ఏమాత్రం గ్రహించగలిగే శక్తి ఉన్నా, వీళ్ళు ఇలా ప్రార్థించడం ఎందుకు? అని అక్షర్యపోతాడు, అంతే! సూర్యుడనైన వారికి అవసరమైన నేను వాళ్లకు అవసరమైన వెలుగును, వేడినీ సమకూర్చడం లేదా?

# ఎవ్వరిని ఎదగనీయకుండా విశ్వరూపం

**ఏలూరు, ఏప్రిల్ 17, పెన్ పవర్:** మర్రి చెట్టు నీడలో ఏ చెట్టూ ఎదగదంటారు.. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వటవృక్షంతో మాజీ మంత్రి విశ్వరూప్ కుటుంబాన్ని ఆ పార్టీలోనే కొందరు నేతలే ఉదాహరణగా చెప్పుకుంటున్న వేళ.. వైసీపీ అధిష్టానం అందరికీ షాక్ ఇచ్చే న్యూస్ విడుదల చేసింది. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంత్రి పదవిని దక్కించుకున్న విశ్వరూప్.. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణలో వైసీపీలో హేమాహేమీలుగా ముద్ర వేసుకున్న పేర్ని నాని, కొడాలి నాని లాంటి వాళ్లే మంత్రి పదవిని కోల్పోయినా విశ్వరూప్ మాత్రం మళ్లీ మంత్రి పదవిని కాపాడుకోవడమే కాకుండా ఇంకా మంచి పోర్టుపోలియో దక్కించుకున్నారు. పార్టీ టిక్కెట్టు విషయంలో టిక్కెట్టు దక్కించుకున్న విశ్వరూప్ ఓటమి తరువాత వైసీపీ జిల్లా అధ్యక్షునిగా పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీ విడుదల చేసిన ఓ ప్రకటనలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆయన తనయుడు శ్రీకాంత్‌ను నియమిస్తూ పార్టీ అధినేత జగన్ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది..ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన అమలాపురంలో విశ్వరూప్ పార్టీలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ద్వితీయశ్రేణి నాయకులను ఎవ్వరినీ ఎదగనీయరన్న ఆరోపణలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేపన్నాక పార్టీలో టిక్కెట్టు రేసులో అడ్డువస్తారన్న ఆలోచనతోనే ఆర్థికంగా, సామాజికంగా బలం ఉన్నవారు ఎవ్వరైనా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుంటే ఏదోలా వారిని తన అనుచరగణంతో అడ్డుకట్టవేసే ప్రయత్నం చేస్తుంటారన్న విమర్శలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చురుగ్గా ఉండే దళిత నాయకులకు పోటీచేసే అవకాశం కల్పించకపోవడం, వారిని కలుపుకోకుండా పక్కనపెట్టడం వంటి చర్యలుతో చేదు అనుభవాన్ని చవిచూసిన వారు చాలా సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసిన సందర్భాలు నియోజకవర్గంలో కనిపించాయి. ఈ కారణంచేతనే చాలా మంది పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారని చెబుతుంటారు. తాజాగా వైసీపీ ప్రకటించిన పార్టీ పదవుల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త పదవులు దక్కించుకోవడంపై వైసీపీలోనే అసంతృప్తి జ్వాలలు నివురుగప్పిన నిప్పులా మారాయి.కోనసీమలో దళిత వర్గం నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్న పినిపే విశ్వరూప్ ఆపార్టీ చాలా ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దళిత వర్గంలోనే చాలా మంది ఔత్సాహిక కీలక నాయకులున్నా వారు కేవలం పార్టీ కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామన్నది వారి వాదన కాగా తాజా పరిణామాలను పరిశీలిస్తే కోనసీమలో ఎస్సీ వర్గం నుంచి విశ్వరూప్ కుటుంబం తప్ప వేరే ఆప్షన్ లేదన్నట్లుగా రెండు కీలక పదవులు కట్టబెట్టడం చూస్తే ఇదే ఆలోచనలో ఉందా అన్నది స్పష్టం అవుతుంది. అయితే పార్టీ తీసుకున్న ఈనిర్ణయం పట్లా సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి.. విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ అనే వాలంటీరు హత్యకేసులో అభియోగాలను ఎదుర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితునిగా

ఉన్నారు కూడా. అయితే అవేమీ వైసీపీ పట్టించుకోకుండా తాజాగా ప్రకటించిన పదవుల్లో డాక్టర్ శ్రీకాంత్‌కు కీలకమైన అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్త పదవిని కట్టబెట్టింది.

గత కొన్ని రోజులుగా జిల్లా అధ్యక్షుడ్ని మారుస్తారన్న ప్రచారం జోరుగా సాగినా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్‌నే కొనసాగిస్తారని, ఆయన తనయుడు శ్రీకాంత్ విషయంలో వాలంటీర్ హత్య కేసు అభియోగాలు అడ్డంకిగా మారతాయని అంతా భావించారు. అయితే వైసీపీ అధిష్టానం నిర్ణయం స్థానికంగా చర్చకు దారితీసింది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో అమలాపురం వైసీపీ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వార్ నడిచిందని గుసగుసలు వినిపించాయి. ఒక దశలో తన తండ్రి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా టిక్కెటు తనకే కేటాయించాలని శ్రీకాంత్ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే అమలాపురంలో పోటీచేసేది నేనే అంటూ విశ్వరూప్ ప్రకటించడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అయితే ఆ తరువాత శ్రీకాంత్ నియోజకవర్గానికి దూరం అయ్యారు. అయితే దీనిపై కూడా పలు విమర్శలు వచ్చాయి. తండ్రికి అమలాపురం, కుమారునికి పి.గన్నవరం టిక్కెట్టు కేటాయిస్తారనే ఈతరహా మైండ్ గేమ్ ఆడారన్న గుసగుసలు వినిపించాయి..

# కరకట్ట గెస్ట్ హౌస్ లలో ఏం జరుగుతున్నాయి...

**విజయవాడ, ఏప్రిల్ 17, పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్ అధికార వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు పట్టు సాధించే క్రమంలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వానికి తలవొంపులు తెచ్చేవిగా మారుతున్నాయి. నిఘా వర్గాలకు తెలిసినా పూర్తి స్థాయి సమాచారాన్ని ఉన్నత స్థాయిలో నివేదించక పోవడంతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారుతోందనే విమర్శలు ఉన్నాయి. .ఏపీ ముఖ్యమంత్రి ఉండవల్లి నివాసానికి కూతవేటు దూరంలో. కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌ల్లో జరుగుతున్న కార్యకలాపాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సార్లు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలో జరుగుతున్న పార్టీల్లో ఇటీవల ఓ ఉన్నతాధికారిని హనీ ట్రాప్ చేశారనే వార్తల నేపథ్యంలో పార్టీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌లతో పాటు, మంగళగిరి ప్రాంతంలో వారాంతాల్లో ఉన్నత స్థాయి అధికారుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్టీల వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పనులు చక్కబెట్టే పవర్ బ్రోకర్లు వీటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.కృష్ణానది వెంబడి ఉన్న గెస్ట్‌హౌస్‌లతో పాటు స్విమ్మింగ్ ఫూల్స్, శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. కొందరు ఉన్నతాధికారులు వ్యాయామం కోసం, విరామ సమయాల్లో ఇక్కడ సేదతీరుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం జరిగిన పార్టీపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అర్థరాత్రి వరకు సాగిన ఈ పార్టీ వీడియోలను కొందరు సేకరించి ప్రభుత్వానికి చేరవేశారు. ఇదంతా పథకం ప్రకారం జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కరకట్ట వెంబడి ఉన్న వనంలో జరిగిన పార్టీపై నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో కొందరు అధికారుల బదిలీలు జరిగాయి.మరోవైపు పథకం ప్రకారం పార్టీకి ఆహ్వానించి తనను బలి చేశారని ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అధికారి సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందని ఆయన చెబుతున్నారు.కరకట్ట పార్టీలో పాల్గొన్న వారి వ్యవహార శైలిపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నా అక్కడ జరిగిన పార్టీ, దాని నిర్వాహకులపై ఎలాంటి చర్యలు లేకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ముఖ్యమంత్రి నివాసానికి చేరువలో తరచూ ఈ తరహా కార్యక్రమాలు జరుగుతున్నా వాటిని కట్టడి



చేయక పోవడం వెనుక గుట్టు అంతు చిక్కడం లేదు. ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న అధికారులకు వల వేసి వారిని ఉచ్చులోకి దించుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ శాఖల్లో త పనులు చక్కబెట్టుకోడానికి వారిని ప్రలోభాలకు గురి చేసి పబ్బం గడుపుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల కృష్ణా తీరంలో జరిగిన పార్టీపై ప్రభుత్వం తీవ్రంగానే స్పందించినా అక్కడ ఏమి జరిగిందో బయటకు పొక్కనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. పార్టీలో మద్యానికి మాత్రమే పరిమితమయ్యారా, చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడ్డారా అనే దానిపై స్పష్టత రాలేదు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు జరిగితే ఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులు ఏం చర్యలు చేపట్టారనే దానిపై కూడా స్పష్టత లేదు. ఈ తరహా కార్యక్రమాల నిర్వాహకుల్ని కట్టడి చేస్తున్న దాఖలాలు కూడా లేవు. హై ప్రొఫైల్ వ్యక్తుల కనుసన్నల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఏపీలో కొందరు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా అవి ముఖ్యమంత్రి వరకు చేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు సన్నిహితులతో కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఇటీవల పత్రికల్లో కథనాలు సైతం వెలువడ్డాయి.ఈ క్రమంలో అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం కూడా చర్చనీయాంశంగా అయ్యింది. కొందరు అధికారుల భార్యలు విజయవాడ నగరంలోని స్టార్ హోటళ్లలో ప్రత్యేకంగా కార్యాలయాలను, బొటిక్‌లు నిర్వహిస్తూ ప్రభుత్వ పనులు చక్కబెడుతున్నారని ప్రతి పనికి రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరిగింది.ఆరేడుగురు అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి క్లీన్ చిట్ ఇచ్చేశారని ఐఏఎస్ అధికారులు గుర్తు చేస్తున్నారు. 2018లో ఓ అధికారి క్రమశిక్షణా రాహిత్యంపై అప్పటి డీజీపీ ఠాకూర్ నివేదిక ఇచ్చినా వాటిపై చర్యలు తీసుకోలేదని, నివేదికలో ఉన్న ఆరోపణల్ని వ్యక్తిగత అంశాలుగా పరిగణించి వదిలేశారని సదరు అధికారి ఇప్పుడు కీలక బాధ్యతల్లో ఉన్నారని, వ్యక్తిగత అలవాట్ల ఆధారంగా కొందరిని టార్గెట్ చేయడం ఏమిటనే చర్చ జరుగుతోంది.

# చెల్లెమ్మకు దారేదీ...

**హైదరాబాద్ పెన్ పవర్:**

వైఎస్ షర్మిల పయనమెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు. పదిహేనే ళ్లన నుంచి అంటే 2014 రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కోలుకునే పరిస్థితి లేదు. ఇక కోలుకోనే అవకాశాలు కూడా లేవు. టీడీపీ, వైసీపీ వంటి బలమైన పార్టీలు కూడా కాంగ్రెస్ ను కలుపుకుని పోయేందుకు ప్రయత్నించవు. అందుకే తమకు దగ్గరగా ఉన్న ఏమీ ఓటు బ్యాంకులేని కాలం చెల్లిన సిద్ధాంతాలతో పయనిస్తున్న కమ్యునిస్టులతోనే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. అందుకే వైఎస్ షర్మిలకు రాజకీయ భవిష్యత్ కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఆమె మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

# ఏబీవీ లెక్కేంటో...

**కాకినాడ, ఏప్రిల్ 17, పెన్ పవర్:** 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి దాడి కేసుపై కొత్త రాజకీయం ప్రారంభమయింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కోడికత్తి శీను కుటుంబాన్ని పరామర్శించారు. శీను తప్పు చేసి ఉండవచ్చు కానీ.. జగన్ మోహన్ రెడ్డి వైఖరి వల్ల ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ అంశంపై వైఎస్ఆర్‌సీపీకి చెందిన పత్రికలో ఓ కథనం వచ్చింది. జగన్ కోడికత్తి శీను దాడి చేసినప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా ఏబీవీనే ఉన్నారు. జగన్ పై కోడికత్తి దాడి వెనుక ఆయన ఉన్నారని ఇదే సాక్ష్యమని.. ఆరోపించింది. వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అదే ప్రకటన చేశారు. వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియాలో స్పందించారు. జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసు గురించి, శీనుకు జరిగిన అన్యాయం గురించి, విచారణ గురించి మొత్తం చర్చించడానికి తాను రెడీ అయినా.. అది సాక్షి టీవీలో అయినా సరే సిద్ధమని ప్రకటించారు. జగన్ పై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే అప్పట్లో పోలీసులపై నమ్మకం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని జగన్ , వైసీపీ తరపున హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కేంద్రం తాము నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో దర్యాప్తు చేయిస్తామని తెలిపింది. దాంతో కేసు ఏపీ పోలీసుల నుంచి ఎన్ఐఏకు బదిలీ అయింది. ఎన్ఐఏ సహజంగా.. జాతీయ భద్రతతో సంబంధం ఉన్న కీలక కేసుల్నే చూస్తుంది. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకు వచ్చేలా ఏళ్ల తరబడి ప్రయత్నించి సక్సెస్ అయిన ఇప్పుడు ప్రశ్నిస్తోంది. అలాంటి ఎన్ఐఏ.. జగన్ పై దాడి కేసును సమగ్రంగా పరిశోధించింది. కోడికత్తి శీను దాడి చేయడానికి ఎవరూ పురికొల్పలేదని తేల్చారు. అయితే ఎనఐఏ లాంటి దిగ్గజ సంస్థ దర్యాప్తులో నిజాలు తేలలేదని వైఎస్ఆర్‌సీపీఆరోపిస్తోంది. జగన్ బాధితుడిగా సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరు కావడం లేదు. దీనిపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆరేళ్లకుపైగా జనపల్లి శ్రీనివాసరావు జైలుకే పరిమితమయ్యారు. జగన్ వీరాభిమాని అయిన జనపల్లి శీను జగన్ కు భారీ మెజార్టీ రావడానికి.. సానుభూతి వచ్చేలా దాడి చేశానని చెబుతూ వస్తున్నారు. కానీ ఆయనపై వైసీపీ నేతలకు మాత్రం అభిమానం లేదు. ఆయన టీడీపీ కుట్ర కారణంగా దాడి చేశారని నమ్ముతున్నారు.

# విజయసాయిరెడ్డికి... వయా బీజేపీనా...

**నెల్లూరు, ఏప్రిల్ 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో రాజ్యసభ ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. వైసీపీ ఎంపీ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీగా ఉన్న స్థానాన్ని ఎన్నికల కమిషన్ భర్తీ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 29వ తేదీ వరకూ ఈ ఎన్నిక కోసం నామినేషన్లను స్వీకరించనున్నారు. 30వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. మే 2వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. మే 9వ తేదీన ఎన్నికను నిర్వహించనున్నారు. అదే రోజు ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో ఈ స్థానానికి ఎవరు ఎంపిక అవుతారన్న దానిపై పెద్దయెత్తున చర్చ మొదలయింది. ఇప్పటికే అనేక మంది ఆశావహులు మూడు పార్టీల్లోనూ ఉన్నారు. ఇప్పటి వరకూ రాజ్యసభలో జనసేనకు ప్రాధాన్యత లేదు. అయితే ఈసారి జనసేనకు అవకాశమిస్తారా? లేదా టీడీపీ ఈ స్థానం తీసుకుంటుందా? అన్నది చూడాలి. మరోవైపు రాజ్యసభలో తాను సొంతంగా బలం పెంచుకోవడానికి బీజేపీ ఈ రాజ్యసభ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే విజయసాయిరెడ్డిని ఒప్పించి రాజీనామా చేయించింది బీజేపీ కావడంతో ఆ స్థానాన్ని తమకే ఇవ్వాలని బీజేపీ కోరనుంది. అయితే ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు అవకాశం కల్పించాము కాబట్టి ఈ స్థానాన్ని తమకు ఇవ్వాలని టీడీపీ కోరనున్నట్లు తెలిసింది. మరొకవైపు జనసేనకు రాజ్యసభలో అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఆ పార్టీ కూడా ఈ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చివరకు బీజేపీదే పై చేయి అవుతుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు త్వరిత గతిన పూర్తి కావాలంటే కొన్ని పదవులు త్యాగం చేయాల్సి వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే బీజేపీకే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని ఇచ్చే అవకాశముందన్న అంచనాలు కూడా ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈరోజు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు నాయుడు కేంద్ర పెద్దలతో మాట్లాడే అవకాశముందని కూడా చెబుతున్నారు. సాయిరెడ్డి ఒకే అంటే... మరొక వైపు ఈ స్థానంలో తిరిగి విజయసాయిరెడ్డి పోటీ చేసే విషయాన్ని కూడా కొట్టిపారేయాలేమంటున్నారు. గతంలో వైసీపీ రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆర్. కృష్ణయ్య తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా తిరిగి బీజేపీలో చేరి రాజ్యసభకు పోటీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. అదే జరిగితే విజయసాయిరెడ్డికే తిరిగి బీజేపీ టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. విజయసాయిరెడ్డికి బీజేపీ ఢిల్లీ పెద్దలతో ఉన్న సంబంధాలతో ఈ ప్రచారం నిజమయ్యే అవకాశాలు లేకపోలేదు. విజయసాయిరెడ్డి కాకుంటే మాత్రం ఆంధ్రప్రదేశ్ నుంచి మరో కీలక నేతను ఈ పదవికి ఎంపిక చేసే అవకాశాలున్నాయన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# గంటాకు వార్నింగ్...

**విశాఖపట్టణం, ఏప్రిల్ 17, పెన్ పవర్:** మ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ ఆంధ్రప్రదేశ్ పరువు తీసేలా ఉందని టీడీపీ అధినాయకత్వం అభిప్రాయపడింది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. "ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ – విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి" అంటూ ట్వీట్ చేశారు.అయితే ఈ ట్వీట్ పై టీడీపీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న సొంత పార్టీపై ఇలాంటి ట్వీట్లు చేయడం ఏంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. ఇలా చేయడం పార్టీతో పాటు ప్రభుత్వం పరువు కూడా తీసినట్లవుతుందని అభిప్రాయపడింది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. అలాగే పౌర విమానయానశాఖ మంత్రి కూడా కింజారపు రామ్మోహన్ నాయుడు ఉన్నారు. పార్టీ అంతర్గత సమావేశాల్లోనైనా ఈ విషయాలు మాట్లాడాలి. లేకుంటే నేరుగా తెలుగుదేశం పార్టీకి చెందిన రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లాలి. అంతే తప్పించి ఇలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి పరువును బజారు కీడ్చటమేంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ పై టీడీపీ నాయకత్వం వివరణ ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది.కావాలనే గంటా శ్రీనివాసరావు ఈ ట్వీట్ చేసినట్లు అర్థ మవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలంటూ టీడీపీ అధినాయకత్వం గంటా శ్రీనివాసరావుకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ట్వీట్ ను చూస్తుంటే కావాలని, ప్రభుత్వాన్ని, పార్టీని ఇరుకున పెట్టాన్న ప్రయత్నమే ఆయనలో కనపడుతుందని చంద్రబాబు నాయుడు కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన ఈ ట్వీట్ మాత్రం పార్టీలో పెద్దయెత్తున చర్చకు దారితీసింది.

# దుబాయి హతుల వారసులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

## జపాన్ పర్యటన నుంచి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులను ఆదేశించిన సీఎం

ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకుల కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటన నుంచి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్ తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ లు దుబాయి లో హత్యకు గురైన విషయం తెలిసిందే. దుబాయి నుంచి మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుబాయి లోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ బృందం, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లు మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# స్టెయిన్ చెప్పిన రోజు వచ్చేసింది.. వాంఖడేలో 300 పరుగులు ఖాయమా..



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ ఐపీఎల్ 2025 ప్రారంభమైన రెండు రోజులకే ఏ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయో జోస్యం తెలిపాడు. 2025 మార్చి 24 న "చిన్న జోస్యాన్ని చెబుతున్నాను. ఏప్రిల్ 17 న ఐపీఎల్ లో మనం తొలిసారి 300 పరుగుల స్కోర్ ను చూస్తాము". అని స్టెయిన్ తన ఎక్స్ లో రాసుకొచ్చాడు. స్టెయిన్ చెప్పిన రోజు రానే వచ్చింది. ఐపీఎల్ 2025 లో భాగంగా గురువారం (ఏప్రిల్ 17) ముంబై ఇండియన్స్ తో, సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. ముంబై వాంఖడే వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ లో పరుగుల వరద ఖాయంగా కనిపిస్తుంది. ఇరు జట్లలో పవర్ ఫుల్ హిట్టర్లు ఉండడంతో స్టెయిన్ ఈ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయని అంచనా వేశాడు. హెడ్, అభిషేక్ శర్మ, క్లాసన్, ఇషాన్ కిషాన్, నితీష్ రెడ్డిలతో సన్ రైజర్స్ దుర్భేధ్యంగా ఉంది. మరోవైపు ముంబై జట్టులో రోహిత్ శర్మ, విల్ జాక్స్, సూర్య కుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య వంటి అంతర్జాతీయ స్టార్లు ఉన్నారు. ఆదివారం (మార్చి 23) సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏకంగా 528 పరుగులు నమోదయ్యాయి. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 492 పరుగులు వచ్చాయి. నేడు జరగనున్న మ్యాచ్ లో 300 పరుగులు రాకపోయినా ఈ రెండు భారీ స్కోర్ వచ్చేలా ఉంది. ఐపీఎల్ ఇప్పటివరకు 300 పరుగులు నమోదు కాలేదు. చాలా జట్లు 250 కి పైగా పరుగులు సాధించినా 300 పరుగుల స్పెషల్ మ్యాజిక్ ఫిగర్ ను ఇప్పటివరకు ఏ జట్టు టచ్ చేయలేదు. బ్యాటింగ్ పిచ్ లు, బ్యాటర్ల హవాతో

ఐపీఎల్ లో బౌలర్ల కష్టాలు కొనసాగుతున్నాయి. భారీ హిట్టింగ్ తో బౌలర్లను బ్యాటర్లు దడిపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో 300 పరుగులు బాదడం ఖాయంగా కనిపిస్తుంది. అభిమానులు కూడా ఈ సారి 300 పరుగులు వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో పాటు ముంబై ఇండియన్స్ తడబడుతుంది. రెండు జట్లు కూడా ఆడిన 6 మ్యాచ్ ల్లో 2 విజయాలు సాధించి.. మరో నాలు మ్యాచ్ ల్లో ఓడిపోయాయి. ఈ రోజు జరగబోయే మ్యాచ్ కు ఇరు జట్లకు అత్యంత కీలకం. ఈ మ్యాచ్ లో ఓడిపోయిన జట్టు ప్లే ఆఫ్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంటుంది.

# రోహిత్‌ను చూసి చాలా నేర్చుకున్నా: ట్రావిస్ హెడ్

**ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రోహిత్‌పై హెడ్ ప్రశంసలు**

**హిట్‌మ్యాన్ ఆటను చూస్తూ ఎంజాయ్ చేస్తానన్న సన్‌రైజర్స్ ఓపెనర్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబయి ఇండియన్స్ (ఎంఐ) మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రశంసలు కురిపించాడు. ముంబయిలోని వాంఖడేలో ఈరోజు ఇరుజట్లు తలపడనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ విధ్వంసకర ఓపెనర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... "హిట్‌మ్యాన్‌తో ఎప్పుడూ సమయం స్పెండ్ చేయలేకపోయినా అతడిని చూసి చాలా నేర్చుకున్నా. రోహిత్ క్రికెట్ ఆడే విధానం చాలా ప్రత్యేకం. అతడి ఆటను చూస్తూ ఎంజాయ్ చేస్తా. రెండేళ్లుగా కెప్టెన్‌గా, ఓపెనర్‌గా టీమిండియాను నడిపిస్తున్న విధానం స్ఫూర్తిదాయకం" అని హెడ్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ సీజన్‌లో ఎంఐ, ఎస్ఆర్‌హెచ్ రెండు జట్లు కూడా ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేదనే చెప్పాలి. ముంబయి ఆడిన 6 మ్యాచ్‌లలో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతుంటే... హైదరాబాద్ తొమ్మిదో స్థానంలో ఉంది. అయితే, ఈ రెండు టీమ్స్ తాము ఆడిన తమ ఆఖరి మ్యాచ్‌లను విజయాలతో ముగించాయి. అంతకుముందు వరుస పరాజయాలతో సతమతమైన ఇరు జట్లు ఎట్టకేలకు గెలుపు బాటపట్టాయి. దీంతో ఇవాళ్టి మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఢిల్లీ బౌలింగ్ కోచ్‌కు బీసీసీఐ భారీ జరిమానా.. ఎందుకంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో బుధవారం (ఏప్రిల్ 16) రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ ఫ్యాన్స్ ను థ్రిల్ కు గురి చేసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ మొదట టై అయింది. సూపర్ ఓవర్ థ్రిల్లర్ లో రాజస్థాన్ రాయల్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. 12 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ ఒక రెండు బంతులు మిగిలి ఉండగానే థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. సూపర్ ఓవర్ జరుగుతున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ ఐపీఎల్ రూల్ కోడ్ ఉల్లంఘించినట్టు తేలింది.

డగౌట్ లో నాలుగో అంపైర్ తో గొడవ పడ్డాడు. బౌండరీ బయట ఉన్న మునాఫ్ పటేల్.. తన జట్టులో ఒక ప్లేయర్ కు ఏదో మెసేజ్ చెప్పి అతడిని గ్రౌండ్ లోకి పంపేందుకు ప్రయత్నించాడు. అయితే అక్కడే ఉన్న నాలుగో అంపైర్ పర్మిషన్ ఇవ్వలేదు. దీంతో ఢిల్లీ బౌలింగ్ కోచ్ అంపైర్ తో వాగ్వాదానికి దిగాడు. ఆర్టికల్ 2.20 ప్రకారం మునాఫ్ పటేల్ ఆట రూల్స్ కు విరుద్ధంగా ప్రవర్తించినట్టు తేలింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ కు బీసీసీఐ భారీ జరిమానా విధించింది. ఐపీఎల్ రూల్స్ బ్రేక్ చేసినందుకు మునాఫ్ కు మ్యాచ్ ఫీజులో 25% ఫైన్ వేశారు. దీంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ విధించబడింది. జేమ్స్ హోప్స్ స్థానంలో 2025 సీజన్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ గా మునాఫ్ పటేల్ ను నియమించారు. 2018లో ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి రిటైరైన మునాఫ్ తన కెరీర్‌లో తొలిసారి హై ప్రొఫైల్ కోచింగ్ బాధ్యతలు చేపడుతున్నాడు. మునాఫ్ ఇండియా తరఫున అన్ని ఫార్మాట్లలో 86 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడి 125 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ (2008), ముంబై ఇండియన్స్ (2013)కు ప్రాతినిథ్యం వహించాడు.

# ట్రెడిషనల్ టచ్ లో దిశా పటాని హై గ్లామర్ ట్రీట్



కృతి శెట్టి తన సమ్మర్ చిక్ లుక్‌లో మెరుస్తోంది

బాలీవుడ్ గ్లామర్ డాల్ దిశా పటానీ ఎంత స్టైలిష్‌గా ఉండాలో మరోసారి నిరూపించింది. తాజాగా ఆమె ఓ ఈవెంట్‌కు హాజరైన సమయంలో ధరించిన ఆరెంజ్ కలర్ ఔట్‌ఫిట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అందమైన చీరకు మ్యాచింగ్ బ్లౌజ్, డీప్ నెక్ డిజైన్‌తో క్లాసీగా, మోడరన్‌గా కనిపించిన దిశా పటానీ లుక్కు నెటిజన్లను ముగ్ధులను చేస్తోంది.ఈ ఫొటోల్లో దిశా కవర్ చేసిన ఎక్స్‌ప్రెషన్స్, ఆమె హుందా చిరునవ్వు చూసిన వారెవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందంతో పాటు స్టైల్‌కు ప్రాధాన్యత ఇచ్చే దిశా.. ఈసారి తన గ్లామర్ టచ్తో ఆకట్టుకుంది. కేప్ పైను వర్క్ ఉన్న ఈ దుస్తులు ఆమెపై ఎంతో గ్రేస్‌ని చూపించాయి. జ్యూవెలరీ, వేవీ హేర్ స్టైల్‌తో ఆమె లుక్ మరింత మెరిసిపోయింది. దిశా పటానీ కెరీర్ విషయానికొస్తే.. మోడలింగ్‌తో తన ప్రయాణం మొదలుపెట్టి, 'లోఫర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిన దిశా, 'ఎం.ఎస్.ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరి', 'బాఘీ 2', 'మలంగ్', 'ఏక్ విలన్ రిటర్న్స్' వంటి సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె స్టంట్స్, డ్యాన్స్‌లు కూడా యువతలో మంచి ఫాలోయింగ్ తెచ్చాయి. ప్రస్తుతం దిశా పటానీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ మీద దృష్టి పెట్టింది. ప్రభాస్‌తో 'కల్కి 2898 ఏ.డి.'లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఆమె నటనతో పాటు గ్లామర్ అందాల గురించి కూడా సోషల్ మీడియాలో నిత్యం చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు వచ్చిన ఈ ఫొటో షూట్ కూడా దిశా హాట్ ఇమేజ్‌ను మరింత పెంచేసింది. ఇక ఈ లుక్స్ చూసిన నెటిజన్లు "ఫైర్!", "అందానికి నిర్వచనం ఈమె", "ఎక్స్‌ప్రెషన్‌లో క్లాస్", అంటూ కామెంట్స్ పెట్టుతు న్నారు. నిజంగానే దిశా ఈ ఫొటో లుక్‌తో మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. తెరపైనే కాకుండా సోషల్ మీడియా లెవెల్లోనూ ఆమె జోరు అదే స్థాయిలో నడుస్తోంది.





బ్లూ లెహంగాలో దివి యొక్క క్లాసీ లుక్ హృదయాలను గెలుచుకుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com